నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 02 ఏప్రిల్ 2024 | పేజీలు 12



- రామకుప్పంలో బెంబెలెత్తిస్తున్న కబ్జారాయుళ్లు
- అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్న పెద్దలు
- లబోదిబోమంటున్న నిరుపేద ప్రజలు
- వంక పోరంబోకు నకిలి డాక్యుమెంట్ల సృష్టి.
- రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయి 36 లక్షలకు అమ్మేసిన నాయకులు.
- ఇంత అక్రమాలు జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు...?
- భూ కబ్జాలకు రెవెన్యూ అధికారులే కారకులు..
- వారి కనుసన్నల్లోనే మొత్తం వ్యవహారం

### కన్నుపడితే కబ్జానే రెచ్చిపోతున్న

# భూ మాఫియా

రామకుప్పం జగనన్న కాలనీలో పేదలకు కేటాయించిన భూమిలో కొంతమంది కబ్జాదారులు ఇష్ట రాజ్యాంగ అమ్ముకుంటున్నారు ఒక్కొక్క నాయకునికి నాలుగు లేదా ఐదు పట్టాలు వాళ్ళ వాటా కింద వచ్చాయి అసలైన పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ప్రజల ఆరోపణ. పలుసార్లు రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగినా కూడా మాకు ఎలాంటి న్యాయం జరగలేదు అంటూ ప్రజల ఆవేదన. కొంతమంది నాయకులు వంకపోరంబోకునీ 36 లక్షలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అయినా రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు ఇప్పటికైనా ఆగిందా భూకబ్జాలు అంటే కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును వాళ్ళ సొంత భూమి లాగా అమ్ముకొని తినేశారు అయినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు అసలు రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇళ్ల పట్టాల విషయంలో లక్ష రూపాయలు ఇస్తే మీకు ఇల్లు పట్టా ఇస్తాము అంటూ డిమాండ్ చేసిన నాయకులు. ఇళ్ల పట్టాలకి అర్హులు ఎవరో అనర్హులు ఎవరో అని కూడా పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు పట్టాలిస్తున్నారు. అసలు నిరుపేద ప్రజలు ఎవరు ఏమి అని కూడా పట్టించుకోవడంలేదు .ఏఅధికారులు నాయకులు ఎవరికి చెప్తే చాలు వాళ్ళకే ఇస్తారు. డబ్బులిస్తే పట్టాలిస్తారు. విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్మును కాజేసీ కొంతమంది నాయకులు సొమ్ము చేసుకుంటున్నారు. దానిని పట్టించుకునే నాధుడే లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రామకుప్పం, మేజర్ న్యూస్





# తిరుపతిలో జనసేన జెండాను ఎగరవేస్తాం

### గత ఐదేళ్లలో వైసిపి అక్రమాలను బయటపెట్టి ఎండగడతాం... టిడిపి ఆధ్వర్యంలో మహాకూటమి విజయం తథ్యం అందరి సహకారంతో తిరుపతిని అభివృద్ధి చేస్తాం... ఎట్టకేలకు ఒక్కటైనా సుగుణమ్మ, అరణి శ్రీనివాసులు



మాట్లాడుతున్న సుగుణమ్మ, చిత్రంలో అరి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

రానున్న ఎన్నికలలో వైసీపీని మట్టి కరిపించి జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులును భారీ మెజారిటీతో గెలిపించి తిరుపతిలో జనసేన జెండాను ఎగరవేస్తామని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ స్పష్టం చేశారు. పొత్తుల్లో భాగంగా తిరుపతి ఎమ్మెల్యే సీటు ఆశించిన సుగుణమ్మ తనకు అన్యాయం చేశారని,సీటు కేటాయించడంలో పునరాలోచించాలని కోరారు.

మిగతా 3 లో

### ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు

# ఏర్పాట్లు పూర్తి చేయాలి



వివరాలు 2 లో

అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ సగిలి షణ్మోహన్

# మా కుటుంబాన్ని అనగదొక్కేందుకు యత్నం

### వైసీపీలోనే గౌరవం లేక బయటకు వచ్చాం : అన్నా రామకృష్ణ యాదవ్



వివరాలు 2 లో

నిరసన తెలుపుతున్న అన్నా రామకృష్ణయాదవ్ తదితరులు






### ఓటుహక్కుకు చివరి అవకాశం

# సద్వినియోగం చేసుకోండి

**ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా అర్హులే**
**ఈ నెల 14 లోగా ధరఖాస్తు చేయాలి**
**కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ**

**తిరుపతి, మేజర్‌న్యూస్**

ప్రస్తుతం దేశమంతా ఎన్నికల సీజన్. పార్లమెంటుతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండటంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం తారాస్థాయికి చేరుకుంది.

మిగతా 8లో



# రికార్డు స్థాయిలో పన్నుల వసూళ్లు..

**2023-24కు 18.57కోట్లు వసూలు**
**కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్**

పన్నుల వసూళ్లలో చిత్తూరు నగరపాలక సంస్థ వరుసగా రెండో ఏడాది రికార్డు స్థాయిలో దూసుకుపోయింది. గత రికార్డులను తిరగరాస్తు గరిష్ట స్థాయిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లు సాధించింది.

మిగతా 2లో



మొదటిపేజీతరువాయి....

# మా కుటుంబాన్ని అనగదొక్కేందుకు యత్నం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**తిరుపతిలో రాజకీయంగా, ఆర్థికంగా ప్రజాబలంతో ఉన్న తమ కుటుంబం గుర్తింపు పొందింది, అన్నా కుటుంబాన్ని అణచి వేయాలన్న ఉద్దేశంతో తెరచాటున జరుగుతున్న రాజకీయ కుట్రలను జీర్ణించుకోలేక వైసిపి ప్రాథమిక క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు అన్నా రామకృష్ణ యాదవ్ వెల్లడించారు. సోమవారం ప్రెస్ క్లబ్ వద్దకు తన అనుచరులు వందలాదిమందిగా చేరుకొని నినాదాలు చేశారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల సమావేశంలో అన్నా మల్లీశ్వరి తో కలసి మాట్లాడారు. వైసీపీలో గౌరవం లేకనే తమ కుటుంబం ప్రజలతో కలిసి బయటకు వచ్చామన్నారు. రాజీవ్ నగర్ పంచాయతీ నగర పాలక సంస్థలో విలీనం కాక ముందు నుంచి జీవకోన ప్రజలతో మమేకమై జీవిస్తున్నామన్నారు. అక్కడి ప్రజలతో మా కుటుంబానికి విడదీయరాని బంధం ఉందన్నా రు. మాకు వెన్ను దన్నుగా ఎల్లప్పుడూ నిలిచే ప్రజలతో సమీక్షించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. మేము అడగకపోయినా మేయర్ పదవి ఇస్తానని ఆశ చూపించిన వ్యక్తి నేడు మా కుటుంబ ప్రాబల్యం తగ్గించే విధంగా కూయుక్త రాజకీయాలు చేయడానికి పూనుకోవడం బాధాకరం అన్నారు. మా యాదవులతోనే మమ్మల్ని తిట్టిస్తూ, ఐక్యంగా ఉన్న యాదవులలో కుయుక్తుల ఆలోచనలు కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నా రామచంద్రయ్య మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా మా కుటుంబంపై అణిచివేత ధోరణిని గమనించామని, ఇందుకు నిరసన గాని రాజీనామాలు చేశామన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాటలకు, ఆయన ప్రవర్తనశైలికి తీవ్ర వ్యత్యాసం ఉంటుందన్నారు. తిరుపతిలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అడ్డుకోన్నది, నేడు అమ్మకాలకు ప్రోత్సహిస్తున్నది వారు కాదా అని ప్రశ్నించారు. పదవుల కోసం దిగజారిపోయేంత వ్యక్తిత్వం తమకు లేదని, పదవుల కోసం పాకులాడేవారో ఎవరో తిరుపతి ప్రజలందరికీ తెలుసన్నారు. కార్పొరేటర్ పదవులకు కూడా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే జీవకోన ప్రాంతంలో నిలిసి గెలుచుకోవాలని సవాల్ విసిరారు. తమను నమ్మిన ప్రజలంతా తమకు అండగా నిలుస్తున్నారని, అన్నా కుటుంబం వారందరికీ అండగా నిలుసామని ప్రకటించారు. ఎమ్మెల్యే మా కుటుంబం పై చూపుతున్న అణిచివేత ధోరణికి నిరసనగా నేడు వైసిపికి దాదాపు 300 మంది మూకుమ్మడిగా రాజీనామా చేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ అన్నా మల్లీశ్వరి, మాజీ ఎంపీటీసీలు శేఖర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, బాలిరెడ్డి, చిరంజీవి, బుజ్జమ్మ, మునస్వామి యాదవ్, ఆదికేశవులు, అన్నా నారాయణ పాల్గొన్నారు.

## పూరిల్లు దగ్ధం

**పెళ్లకూరు మేజర్ న్యూస్** :ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్ ద్వారా ఓ పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని పునపాక గ్రామపంచాయతీ పరిధిలోని పునబాక రైస్ మిల్ గ్రామం నందు చోటు చేసుకుంది.స్థానికుల వివరాల మేంకు పునబాక రైస్ మిల్ గ్రామానికి చెందిన డేగ కవిత ఓ పూరింట్లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్ ద్వారా మంటలు వ్యాపించాయని గ్రామస్తులు తెలుపు తున్నారు.ఈ ప్రమాదంలో రూ 3లక్షల50 వేలు కు పైగ నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన ఫైర్ సిబ్బంది గ్రామానికి చేరుకొని మంటలు ఆపే ప్రయత్నం చేసారు. స్థానిక ఎస్సై కె శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.



## రికార్డు స్థాయిలో పన్నుల వసూళ్లు



నగర కమిషనర్ డా. జె అరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్లిన రెవెన్యూ యంత్రాంగం రికార్డు స్థాయిలో పన్నుల వసూలు సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2024, మార్చి 31వ తేదీ నాటికి గరిష్ట స్థాయిలో 18.57 కోట్ల మేర పన్నులు వసూలు చేశారు. గత ఏడాది (2022-23) ఇదే సమయానికి మొత్తం డిమాండ్లో 79 శాతం పన్నులు వసూలు సాధించగా.. 2023-24లో 80 శాతం సాధించడం విశేషం. రెండేళ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుత చేసిన పన్నుల వసూళ్లు దాదాపుగా రెట్టింపు. చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ డా. జె అరుణ ఆధ్వర్యంలో పన్నుల వసూలు కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా సాగింది. ముందస్తుగా నిర్దేశించుకున్న యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో పన్నులు వసూళ్లు చేపట్టారు. ప్రధానంగా దీర్ఘకాలికంగా, పెద్ద మొత్తంలో ఉన్న బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులు నిత్యం పన్ను చెల్లింపుదారులను కలిసేలా చర్యలు తీసుకున్నారు. గత ఎడాది ఇదే తరహా ప్రణాళికతో పాత బకాయిలను విజయవంతంగా వసూలు చేశారు. దీంతో 2023-24 సంవత్సరానికి డిమాండ్ గణనీయంగా తగ్గింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 35 కోట్లు డిమాండ్ ఉండగా.. కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రెండు నెలల పాటు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా తిరిగి రూ. 27.72 కోట్లు వసూలు చేశారు. ఇందులో పాత, మొండి బకాయిలే ఎక్కువ. ఫలితంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి డిమాండ్ గణనీయంగా తగ్గి రూ. 23.21 కోట్లకు చేరింది. ఈ సంవత్సరం కమిషనర్ ఆధ్వర్యంలో రెవెన్యూ యంత్రాంగం గడచిన మూడు నెలల నుండి క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటించడంతో మార్చి నెలలో పన్నులు వసూళ్ల వేగాన్ని మరింత వేగవంతం చేశారు. ఫలితంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 18.57 కోట్లు పన్నుల వసూలు చేపట్టారు. ఆఖరి రోజైన ఆదివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ. 1.53 కోట్లు పన్నులు వసూలైంది.

**వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకున్నారు..**

ఆస్తి, ఖాళీ జాగా పన్నులపై ప్రభుత్వం వడ్డీ మాఫీ చేయడంతో మెజారిటీ పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వడ్డీ మాఫీ ప్రకటన వెలువడిన మార్చి నెలలో రూ. 5.44 కోట్లు పన్నులు వసూళ్ళు కాగా ఇందులో సుమారు మూడు కోట్లు పాత బకాయిలే కావడం గమనార్హం. నగరపాలక సంస్థకు సకాలంలో పన్నులు చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు కమిషనర్ డా. జె అరుణ కృతజ్ఞతలు తెలిపారు. పన్నుల వసూళ్లకు కృషిచేసిన రెవిన్యూ అధికారులు, వార్డు కార్యదర్శులను అభినందించారు.

### ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు

## ఏర్పాట్లు పూర్తి చేయాలి

చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షణ్మోహన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లు పై జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుతో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్వో లు, తహశీల్దార్ లు,ఎంపీడీఓ ల తో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలింగ్ బూత్ లలో మౌలిక సదుపాయాలు, ర్యాంప్ లను పూర్తి చేయడం జరిగిందని, మౌలిక వసతుల ఏర్పాట్లను మరొకసారి సరిచూసుకోవాలని తెలిపారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారం లోపు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదికలు సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రం సంఖ్య ను సూచించే విధంగా ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు రంగులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నుంచి డిఆర్డిఎ పిడి తులసి, డ్వామా పిడి రాజశేఖర్, డిపిఓ లక్ష్మి, మెప్మా పీడి రాధమ్మ, డి ఎల్ డి వో లు రవికుమార్, గౌరీ, ఎస్ ఈ ఏపీ ట్రాన్స్కో శ్రీహరి, ఆరోగ్యశ్రీ అధికారి డాక్టర్ సుదర్శన్, ఇన్చార్జి డిఎం అండ్ హెచ్ ఓ రవిరాజు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రమణయ్య, రోడ్లు భవనాల శాఖ అధికారులు, పి ఓ ఎస్ ఎస్ సి వెంకటరమణారెడ్డి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుపై విస్తృత చైతన్యం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:**ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువ తెలుసుకుని, దానిని సరైన మార్గంలో వినియోగించుకునేలా మండల అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ స్వీప్) కమిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేశారు. కొత్త ఓటర్లను నమోదు చేస్తున్నారు. మండలంలోని శిరసనంబేడు, తల్వాయిపాడు గ్రామ పంచాయతీలలో నీ ఓటు నీ భవిష్యత్ పేరుతో ఓటు పై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఆర్.వి. ఎస్. వి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయు ధమని, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ రావు,ఎస్సై కె. శ్రీకాంత్, ఆర్. డబ్ల్యూ. ఎస్ ఏఈ ప్రకాష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి భాయ్, గ్రామ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్వేటి నగరం సంస్థాన పుస్తకావిష్కరణ ఆవిష్కరణ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మేజర్ పంచాయతీ కోదండ రామాపురం రోడ్డులో రాముల వారి ఆలయంలో నూతనంగా కార్వేటినగరం సంస్థాన రాజ్య రాజ చరిత్ర సంస్కృతి పై రచించిన పుస్తకాన్ని రచయిత నీలకంఠారెడ్డి తయారు చేయబడిన పుస్తకాన్ని సోమవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగిని జాతకం, జాతరలు జానపదాలు పుస్తకానికి సంబంధించి దాదాపు 40 సంవత్సరాలు పాటు శ్రమించి పుస్తక రాయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పుస్తకం ధర 500 రూపాయలు, అందుబాటులో ఉందన్నారు. పుస్తక రచయిత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సల రాజు, అరికట్ల సుబ్రమణ్యం, శ్రీధర్ వర్మ, ఘట్టిక చలం, మోహన్ రెడ్డి, సుకుమార్ రాజు, విజయ కుమార్ , వాసుదేవ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## అవగాహన సదస్సు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో సోమవారం నుండి బుధవారం వరకు నావిగేటింగ్ ద ఫ్యూచర్ ట్రెండ్స్ అండ్ స్ట్రాటజీస్ ఫర్ సస్టైనబుల్ బిజినెస్ మేనేజ్మెంట్ అంశం పై నిర్వహించే అవగాహన సదస్సు సోమవారం ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా మేనేజ్మెంట్ ప్రొఫెసర్ ఐఐటి చెన్నై డాక్టర్. ఎల్. ప్రకాష్ సాయి హాజరైనారు. స్థిరమైన దృక్పథం పై ఆలోచనాత్మకమైన ప్రసంగాన్ని వినిపించారు. కంపెనీలు పర్యావరణ మరియు సామాజిక బాధ్యతలతో స్థిరత్వం మరియు లాభదాయకతను సమతుల్యం చేసుకోవాలన్నారు. విజయం ఆవిష్కరణ, నియంత్రణ సమ్మతి మరియు వినియోగదారుల విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. మారుతున్న మార్కెట్ డిమాండ్ లను స్వీకరించడంలో వైఫల్యం, స్థిరత్వ సవాళ్లను ఎదుర్కోవడం లేదా నైతిక ప్రమాణాలను నిలబెట్టుకోవడం ప్రతిష్ట దెబ్బతినడానికి మరియు ఆర్థిక అస్థిరతకు దారి తీస్తుందని, చివరికి మూసివేతకు దారి తీస్తుందని పేర్కొన్నారు. స్థిరమైన కంపెనీలు దీర్ఘకాలిక స్థితిస్థాపకతకు ప్రాధాన్యత ఇస్తాయి మరియు వారి దీర్ఘాయువును భద్రపరుస్తూ గ్రహం మరియు సమాజానికి సానుకూలంగా దోహదం చేస్తాయన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసినతిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి ప్రొఫెసర్ భాను శ్రీరెడ్డి సస్టైనబుల్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఫర్ పీపుల్, ప్లేస్ మరియు లాభదాయకతపై తన నైపుణ్యాన్ని పంచుకున్నారు. దీర్ఘకాలిక విజయాన్ని నిర్ధారించడానికి స్థిరమైన అభ్యాసాలను స్వీకరించడానికి కార్పొరేట్ పాలన మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత యొక్క అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. మోహన్ బాబు యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారధి ప్రారంభోత్సవానికి అతిథులతో పాటు అధ్యక్షత వహించి, యువ వ్యాపార నాయకులు మరియు వ్యవస్థాపకులు మరింత అనుకూలత మరియు సుస్థిర



నాయకత్వం వైపు నవీకరించబడటం మరియు రాబోయే రోజుల్లో ఆవిష్కరణల అనివార్యతపై తన ప్రసంగాన్ని పంచుకున్నారు. మోహన్ బాబు యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎం. నరేష్ బాబు అతిథులు మరియు ప్రముఖులకు స్వాగతం పలికారు మరియు మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు తెలివైన ఉపన్యాసానికి, వినూత్న ఆలోచనల మార్పిడికి మరియు అన్వేషణకు వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సు లో కన్వీనర్ డాక్టర్ డి.వెంకటేష్, కో-కన్వీనర్ డాక్టర్ ఎల్. కులదీప్ కుమార్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ డి కృపావతి వివిధ పాఠశాలల దీనిలో విభాగాధిపతులు అధ్యాపకులు పండితులు, విద్యార్థులు ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

## ఎంసీసీ ఫిర్యాదులపై తక్షణం చర్యలు

## ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి న గరపాలక సంస్థ పరిధిలోని 150 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఏఆర్వో కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఆర్వో ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్ సౌకర్యాలు కల్పించామని, విద్యుదీ క'రణ, మరుగుదొడ్లు, నీటి సరఫరా, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు పూర్తి చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సదరు పోలింగ్ కేంద్రం సంబంధించి పోలింగ్ స్టేషన్ నెంబర్, జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, స్టేష న్ హౌస్ ఆఫీసర్, బూత్ లెవెల్ ఆఫీసర్ వారి ఫోన్ నెంబర్లు వ్రా యించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద శుభ్రత పనులు చేప ట్టినట్లు వివరించారు. నగరపాలక పరిధిలో ఎన్నికల ప్రవర్తన ని యమావళిని పక్కాగా అమలు చేస్తున్నట్లు ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ వివరించారు. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల భవనాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లలో, ఇ తర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాజకీయపరమైన బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులు, విద్యుత్ స్తంభాలు, గోడలకు ఏర్పాటు చేసిన స్టిక్కర్లను తొలగించామన్నారు. ఎంసీసీ అమలుకు సంబంధించి అందిన ఫిర్యాదులపై సత్వరం చర్యలు తీసుకుంటున్నామని, సి-విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు అందిన 26 ఫిర్యాదులను ఎం సీసీ బృందాలు పరిశీలించి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సా ర్వత్రిక ఎన్నికలకు సంబంధించి నగరంలో ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, వీఎ స్టీ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో నగర ప్రజల సైతం ఏమి చేయాలో, ఏమి చేయకూడదో అవగాహన పెంచుకొని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంసీసీ అధికారులు గోపి, గోపాలకృష్ణ వర్మ పాల్గొన్నారు.

### పెనుమూరు టు చిత్తూరు రోడ్డు మార్గంలో మార్పులు



**పెనుమూరు, మేజర్‌న్యూస్**:పెనుమూరు నుండి చిత్తూరుకు వెళ్లే వాహనదారులకు రోడ్డు మార్గంలో మార్పులు నిర్వహిస్తున్నట్లు ఆర్ అండ్‌బి అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు .పెనుమూరు మండల ప్రజలకు విజ్ఞప్తి. పెనుమూరు క్రాస్ నుంచి పెనుమూరు వరకు రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా మంగళవారం నాడుఉగ్రాణంప ల్లివద్ద నూతన రోడ్డుపనులుప్రారంభి ం చబోతున్నాముకావున ఆ మార్గంలో ఎటువంటి వాహనాలు, ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లేందుకు వీలు కాదని మండల ప్రజలు గ మనించాలన్నారు .చిత్తూరు మార్గం వెళ్లేవాళ్లు కొత్త రోడ్ నుంచి గొడుగుమానపల్లి పులికల్లు మీదుగా పెనుమూరు నుంచి బండ కింద పల్లి పోలవరం అడివిపల్లి వయా మఠం పల్లి మీదుగా వెళ్లవ లసిందిగా కోరుతున్నాము. ఇందుకు సంబంధి ఆర్ అండ్ బి డిపా ర్ట్మెంట్, ఆర్టీసీ డిపో మేనేజర్ వారి అనుమ తులు కూడా తీసుకో వడం జరిగిందని. కావున ప్రజలు ఈ విషయం గుర్తించి సహకరి ంచాలని కాంట్రాక్ట్ డిపార్ట్మెంట్ వారు కోరారు.

### అన్నా రామకృష్ణ కు అభినందనలు తెలిపిన శంకర యాదవ్



అభినందనలు తెలుపుతున్న దృశ్యం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి నేత అన్న రామకృష్ణ యాదవ్ తన సోదరుడు అన్న రామ చంద్ర యాదవ్ కుమార్తెలు వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన విషయం అందరికీ విధితమే. ఈ నేపథ్యంలో అన్న రామకృష్ణ యాదవ్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అఖిల భారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్, శంకర్ యాదవ్ సేన మిత్ర బృందం అన్న రామకృష్ణ యాదవును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అన్న బాటలో నడుస్తూ అన్నా రామకృష్ణ యాదవ్ తన పదవికి రాజీనామా చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి మంచి వ్యక్తి కి మేము వెన్నంటే ఉండి ఆ యనకు అండగా ఉంటానని శంకర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ సేన మిత్ర బృందం హరి గణేష్ సాయి ప్రవీణ్ వెంకటేష్ భాను మోహన్ అనిల్ శీను రాజేష్ తది తరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై ఎస్ టి యు రాజీలేని పోరాటాలు



నిరసన తెలుపుతున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానంలో 77 వసంతాలు పూర్తి చేసుకున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు కొనసాగిస్తుందని ఎస్టియు రాష్ట్ర నేతలు గాజుల నాగేశ్వర రావు, కె.ధనంజయనాయుడు లు అన్నారు. తిరుచానూరులోని జడ్పీ హైస్కూల్లో సోమవారం ప్రారంభమైన ఎస్ఎస్సిపరీక్షల మూల్యాంకన కేంద్రం వద్ద ఎస్టియు సమాచార స్రవంతి పేరుతో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తాజా పరిస్థితిలపై సమాచారాన్ని కలిగిన కరపత్రాలను విడుదల చేసి ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు గతంలో మెరుగైన పిఆర్సి,రీగ్రూపుడ్ స్కేల్స్, పెన్షన్, గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్, కారుణ్య నియామకాలు, మహిళా టీచర్లకు ప్రసూతి సెలవులు, ప్రత్యేక సెలవులు, శిశు సంరక్షణ సెలవులు, అప్రెంటిస్,స్పెషల్ టీచర్లకు నోషల్ ఇంక్రిమెంట్లు వంటి ప్రయోజనాలు ఎస్టియు పోరాటాల ఫలితంగానే పొందినవని వివరించారు. కె.ధనంజయ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, నియామకాలకు ఖచ్చితమైన నియమ, నిబంధనలను ప్రతి ఏటా నిర్దిష్ట క్యాలెండర్ మేరకు ప్రభుత్వాలు, అధికారులు మారినా అమలు చేసే విధంగా శాశ్వత బదిలీలు, పదోన్నతులు, నియామకాల కోడ్ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు,ఎ. జగన్నాథం, ఆర్థిక కార్యదర్శి కఠారి మోహన్ రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజనేయులు, యువశ్రీమురళి, రమణారెడ్డి, వేణుగోపాల్, దేవేంద్ర పెరిమిడి, వాసు, ,శ్రీనివాసులు, మురళి, లక్ష్మయ్య,, చెంచురత్నం, రమేష్ నాయక్, మునిశేఖర్, హరి, సురేష్ పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**తిరుపతి నగర కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా కె. వెంకటేష్ గౌడ్ నియమి తుల య్యారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ తిరుపతి నగర అధ్యక్షుడు యార్లపల్లి గోపి ఆయన చేతులమీదుగా నియామక పత్రాన్ని వెంకటేష్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ..గత ఆరు సంవత్సరాలుగా పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్, నగర అధ్యక్షుడు యార్లపల్లి గోపి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు,తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు



ధృవీకరణ పత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

# తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు..

## కమిషనర్ డా. జె అరుణ

చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:వేసవి నేపథ్యంలో నగరంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. నగరపాలక పరిధిలోని 50 వార్డుల్లో 39 వార్డులకు కల్వకుంట జలాశయం నుంచి నీరు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. జలాశయంలో ప్రస్తుతం 2,100 ఎంఎల్డీల నీరు ఉందని.. మరో మూడు నెలల వరకు నీటి సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. మిగిలిన 11 వార్డులో బోర్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోందన్నారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో అదనంగా ట్రిప్పుల్లో నీటి సరఫరా చేస్తామన్నారు. నగరంలో మొత్తం 463 బోర్లకు గాను 457 బోర్లు ప్రస్తుతం రన్నింగ్ లో ఉన్నాయని, మరో ఏడు బోర్లు మరమ్మతులు చేస్తున్నట్లు వివరించారు. తాగునీటి సమస్యపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఏ ప్రాంతంలో అయినా తాగునీటి సమస్య ఉత్పన్నమైతే 98499 07885 కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ చెప్పారు.

## రంగనాయకుల మండపంలో

# రుగ్వేద పారాయణం ప్రారంభం

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో సోమవారం రుగ్వేద పారాయణం ప్రారంభమైంది. ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 12 మంది నిష్ణాతులైన వేద పండితులు పాల్గొని పారాయణం చేశారు. లోక కల్యాణార్థం శ్రీవారిని ప్రార్థిస్తూ 2020, ఏప్రిల్ 11వ తేదీ నుండి టీటీడీ చతుర్వేద పారాయణం ప్రారంభించింది. మొత్తం నాలుగు వేదాల్లోని ఐదు శాఖలు మూలం పారాయణం చేశారు. ఇప్పటి వరకు మూడు సార్లు చతుర్వేద పారాయణం పూర్తి చేసి, మరల 4వ సారి ఏప్రిల్ 1వ తేదీ నుండి రుగ్వేద పారాయణం ప్రారంభించారు. ప్రతి రోజు ఉదయం 9 నుండి 10 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తారు. చతుర్వేద పారాయణం వలన అనంతమైన ఫలితం సిద్ధిస్తుందని ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ తెలిపారు. టీటీడీ వేద పండితులు పాల్గొన్నారు.

# తిరుపతిలో జనసేన జెండాను ఎగరవేస్తాం

ఎట్టకేలకు టిడిపి జనసేన ఇరు పార్టీ నేతల మధ్య సయోధ్య కుదిరింది. ఆరణి శ్రీనివాసులతో కలసి పనిచేసేందుకు సుగుణమ్మ నిర్ణయించుకున్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇంటికి ఆరణి శ్రీనివాసులు కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆయనకు సుగుణమ్మ ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం సుగుణమ్మ ఆరణి శ్రీనివాసులును తిరుపతి నియోజకవర్గం టిడిపి నాయకులను పరిచయం చేశారు. రానున్న ఎన్నికల్లో తనకు అండగా నిలిచి విజయానికి కృషి చేయాలని ఆయన త్వరగా సుగుణమ్మ సానుకూలంగా స్పందించి కలసి పనిచేసేందుకు చంద్రబాబును సీఎంగా అవ్వాలని ఆకాంక్షతో జనసేన జెండాను ఎగరవేస్తూ ఆరణికి అండగా నిలుస్తామని తెలిపారు. మీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని నాయకులు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పార్టీలు కండువాలు వేసుకుని సుగుణమ్మ, ఆరణి శ్రీనివాసులు మాట్లాడారు. గత ఐదేళ్లలో రాష్ట్రం తో పాటు తిరుపతి నగరంలో వైసిపి అక్రమాలను ఆగడాలను జనంలోకి తీసుకెళ్లి ఎండగట్టి జనసేన, బిజెపి, టిడిపి కలసి కూటమి అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి, తిరుపతి అభివృద్ధి గాడి తప్పిందని, గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి నడిపించడానికి మనమంతా కృషి చేయాలని తెలియజేశారు. వైకాపా ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, వైకాపా అభ్యర్థి అభినయ్ రెడ్డి తిరుపతి ప్రజలను వేధించారని, దీనిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అంతే కాకుండా ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడి వైకాపా నేతలు తిరుపతిని లూఠీ చేశారనన్నారు. రానున్నది ఉమ్మడి ప్రభుత్వమేనని టిడిఆర్ బాండ్లలో నిజమైన బాధితులకు న్యాయం చేస్తామన్నారు. తిరుపతిలో గంజాయి అమ్మకాలను ప్రోత్సహిస్తున్న వైఎస్ఆర్సిపి ని తరిమికొట్టి గంజాయి రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు. ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబు ఇరువురుని పిలిపించి సర్ది చెప్పారని ఇందుకు మనం అనుసరించి జనసేన పార్టీ గెలిపించుకొని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మోడీలకు తిరుపతి గెలుపును బహుమతిగా అందించాలని పిలుపునిచ్చారు. గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబునాయుడుకు అవమానం జరిగిందని అయితే అప్పట్లో కౌరవ సభను వీడి గౌరవ సభకు వస్తానని ఆయన తెలిపారని అదే గౌరవ సభను ఆయనకు అందించే విధంగా మనమంతా కృషి చేయాలని కోరారు. తిరుపతిలో అన్యాయాలకు అక్రమాలకు పాల్పడుతున్న భూమన అధినాయక రెడ్డిని ఓడించి, తిరుపతిలో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కష్టపడి పని చేసి గాజు గ్లాస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో గాడి తప్పిన అభివృద్ధిని మరింత అభివృద్ధి చేసేందుకు పవన్ కళ్యాణ్, చంద్రబాబు, మోడీ కూటమిగా ఏర్పడ్డారన్నారు.



సుగుణమ్మను సన్మానిస్తున్న దృశ్యం

కూటమి అభ్యర్థులు గెలుపుతో రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తిరుపతిలో ఎం.సుగుణమ్మ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అందరి సహకారంతో తిరుపతిని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో గాజు గ్లాసుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ప్రజా సేవకుడిగా పనిచేస్తానన్నారు. టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులను తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని తెలిపారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన అంతం చంద్రబాబు నాయుడు, మోది, పవన్ కళ్యాణ్ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రజలను గెలిపించేందుకు మూడు పార్టీల అగ్రనేతలు నిర్ణయించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో స్వేచ్ఛ స్వతంత్రం లేకుండా పోయాయని వాపోయారు. జనసేన అభ్యర్థికి మద్దతుగా ఇప్పటికే బిజెపి నిలవగా టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ముందుకు రావడం శుభ పరిణామంఅన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్ యాదవ్, నగర టిడిపి అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ, టిడిపి మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, రుద్రకోటి సదాశివం, జనసేన జిల్లా నేత రాజేష్ యాదవ్, బి జి కే యాదవ్, మేడికుర్తి విశ్వనాథం, జయ కుమార్, కంకణాల రజనీకాంత్ నాయుడు, మునిశేఖర్ రాయల్, తెలుగుదేశం పార్టీ అన్ని అనుబంధ విభాగాల జిల్లా రాష్ట్ర నగర కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏపీపీఎస్సీలో అక్రమాలు

# అధికార దుర్వినియోగానికా పాల్పడిన ప్రభుత్వ పెద్దలు



వినతి పత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ యూనియన్ సర్వీస్ పరీక్షల్లో భారీ అక్రమాల జరిగాయని, ఇందులో సీఎం జగన్మోహన్ రెడ్డి, ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ అధికార దుర్వినియోగానికి పాల్పడిన వీరుపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీలో అన్యాయం జరిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఈస్ట్ డిఎస్పీ సురేందర్ రెడ్డికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణం రజనీకాంత్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా చదివిగ్రూప్ వన్ పరీక్షలకు దరఖాస్తు చేసుకుని పరీక్షలు రాశారన్నారు. కానీఒక్కో డిప్యూటీ కలెక్టర్ పోస్ట్ రూ. 2.5 కోట్లకు, ఒక్కో డీఎస్పీ పోస్ట్ రూ. 1.5 కోట్లు రూపాయలు అమ్ముకొని నిరుద్యోగ యువతను మోసం చేశారని, గ్రూప్ 1 మెయిన్స్ లో ప్రభుత్వ అక్రమాలు హైకోర్టులో బహిర్గతం అయిందన్నారు. గ్రూప్1 మెయిన్స్ లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, నోటిఫికేషన్ ద్వారా నియామకమై ప్రస్తుతం వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తున్న 162 మంది నియామకాలు చెల్లవని, మళ్లీ మెయిన్స్ పరీక్ష నిర్వహించి నియామక ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు తీర్పునివ్వడం కూడా జరిగిందని తెలిపారు. సాంప్రదాయంగా అనుసరిస్తున్న మాన్యువల్ మూల్యాంకనం కాకుండా తమ వారికి ఉద్యోగాలు కట్టబెట్టేందుకు జగన్ రెడ్డి ప్లాన్ చేసి మరి డిజిటల్ వాల్యూషన్ చేయించారని ఆరోపించారు. గ్రూప్ 1 పరీక్షల్లో ముఖ్యమంత్రి స్థాయిలో జగన్మోహన్ రెడ్డి అధి కార దుర్వినియోగానికి పాల్పడ్డారని,తెలంగాణలో ఇదే విధంగా జరిగినపుడు బాధ్యులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని శిక్షించారని, జగన్ రెడ్డికి ఏ మాత్రం నైతిక విలువలు విశ్వసనీయత ఉన్నా కుంభకోణానికి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ కూడా అక్రమాలకు కొమ్ము కాసి అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. తెలుగు యువత నాయకులు గాలి పవన్ చౌదరి, లోకేష్, ప్రసన్న, టిఎన్ఎస్ఎఫ్ వెంకటేష్ యాదవ్, సాయికుమార్ గౌడ్, కోబాక లక్ష్మణ్ ఉన్నారు.

## శ్రీ కొండ మల్లేశ్వర స్వామికి అభిషేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అరుణగిరి క్షేత్రములో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామికి సోమవారం అభిషేక పూజలు వైభవంగా జరిగాయి. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అక్కడే వెలసి ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహానికి భక్తులు పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు కార్య నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## కుప్పం ఇంజినీరింగ్ కాలేజిలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష కు ఉచిత శిక్షణ

**కుప్పం మేజర్ న్యూస్** కుప్పం ఇంజినీరింగ్ కాలేజిలో పాలిసెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వ నున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఏప్రిల్ నెల 2 వ తేది నుండి 26 వ తేదీ వరకు పాలిసెట్ అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ తో పాటు ఉచిత బస్సు సౌకర్యాన్ని, అంద చేసున్నాము అని తెలిపారు.అంతేకాక శిక్షణ అనంతరము కళాశాలలో పాలిసెట్ - 2024 నమూనా పరీక్ష నిర్వహిస్తాము అన్నారు.ఈ అవకాశాన్ని పాలిసెట్ పరీక్ష వ్రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరించ సమాచారము కోసము 9542423396 నెంబరు కుసంప్రదించాలనీ తెలిపారు. పాలిసెట్ పరీక్షను ధరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5 లోపల ఆఖరు తేది మరియు ఏప్రిల్ 27న పాలజెట్ - 2024 పరిక్ష జరుగును అని తెలిపారు.

## ఆర్కేవిబీ పేట పంచాయతీలో వంద మంది యువకులు టిడిపిలోకి చేరిక



టీడీపీ పార్టీలోకి చేరిన వారితో డా.థామస్

**కార్వేటినగరం మేజర్ న్యూస్** కార్వేటి నగరం మండలం ఆర్ కె వి బి పేట పంచాయతీ చెందిన 100 మంది యువకులు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ఆథామస్ ధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య తీరుస్తామని చెప్పడంతో ఈసారి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు యువకులు తెలిపారు.

## 3వ తేదీ నుంచి వార్డు సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ

**ఆందోళన వద్దు.. అన్ని ఏర్పాట్లు చేసాం... కమిషనర్ డా. జె.అరుణ**



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**నగరపాలక సంస్థ పరిధిలో సామాజిక పింఛన్ల పంపిణీ కోసం ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ వారి మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం, పింఛను లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి సంబంధిత వార్డు సచివాలయాల్లో వార్డు కార్యదర్శుల ద్వారా సామాజిక పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. క్లస్టర్ వారీగా లబ్ధిదారులకు సమయాన్ని కేటాయించి సంబంధిత వార్డు కార్యదర్శుల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో పింఛను లబ్దిదారులకు ఎలాంటి లోగోలు లేని పెన్షన్ కార్డుల ద్వారా పెన్షన్ మొత్తం అందిస్తామన్నారు. నగర పాలక పరిధిలో మొత్తం 16,697 పెన్షన్ల పంపిణీ సంబంధించి వార్డు సచివాలయం పరిధిలో క్లస్టర్ వారిగా కార్యదర్శులను కేటాయించడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వార్డు సచివాలయంలో తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పింఛను లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా నిర్దేశించిన సమయంలో సచివాలయానికి వచ్చి పింఛన్ పొందాలన్నారు. బెడ్ రీడన్ పేషెంట్లకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పింఛన్ అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సీఎంఎం గోపి పాల్గొన్నారు.

## వాలంటీర్ల నుండి మొబైల్ స్వాధీనం చేసుకున్న పంచాయతీ కార్యదర్శులు



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్.** ఎన్నికలు నియమ నిబంధనలు మేరకు గ్రామ/వార్డు సచివాలయం వాలంటీర్ల వద్ద నుండి మొబైల్‌లను పంచాయతీ కార్యదర్శిలు స్వాదిన పరచుకున్నారు. పంచాయతీ కార్యదర్శి లు ,మొబైల్ లను ఎంపీడీఓ కార్యాలయం సం బందిత అధికారులకు చేర్చారు. మండలం లోని 13 సచివాల యాల పరిధిలోని సుమారు 250 వాలంటీర్‌లకు చెందిన మొ బైల్‌లను స్వాదిన పరచుకుం టున్నట్టు,ఇంచార్జి ఎంపీడీఓ అన సూయ తెలిపారు.

## కోడ్ ఉల్లంఘించకుండా పింఛన్ల పంపిణీ

**కోట,మేజర్ న్యూస్** ఎన్నికల నియమావళి అనుగుణంగా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేయాలని ఎంపీడీవో శంకరయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శంకరయ్య ఈ సమావేశంలో ఈనెల 3వ తేదీ నుండి సామాజిక భద్రత పింఛన్లను ఆయా గ్రామ సచివాలయాలలో లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తెలిపారు. వాలంటీర్లు, రాజకీయ నాయకులను వెంటబెట్టుకొని పింఛన్లను పంపిణీ చేయడం, ఫోటోలు దిగడం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు నిబంధనలు పక్కాగా అమలు చేయాలన్నారు.కోడ్ అమలులో నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాసులు , సెక్రటరీలు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎంపీడీవో

## నేడు రేపు ట్రాఫిక్ ఆంక్షలు



**సోమల,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న సిద్ధం బస్సు యాత్ర సోమల మీదగా ఉండటం వల్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ఎస్ఐ వెంకటనరసింహులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు .ఆయన వివరాల మేరకు మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు వెల్లడించారు.పుంగనూరు నుంచి తిరుపతికి వెళ్లే వాహనాలు కందూరు మీదగా కలికిరి లేదా కందూరు మీదగా ,నగిరిండ్లు పై దారి మళ్లించారు. అలాగే తిరుపతి నుంచి పుంగనూరు వైపు వచ్చే వాహనాలు సదుం మీదగా నగిరిండ్లు,కందూరు, చింతలవారిపల్లె,మేటిమంద మీదగా వెళ్లవల్సిందిగా తెలియజేశారు.వాహనదారులు పై విషయాలను గమనించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## ఓటరు చైతన్య ర్యాలీని జయప్రదం చేద్దాం

**తహశీల్దార్ ఉదయభారతి**



**వరదయ్యపాలెం,మేజర్‌న్యూస్** నేటి ఉదయం9:00 గం టలకు(స్వీప్) ఓట ర్ లను చైతన్య పరచే కార్యక్రమంలో భాగంగా.స్థానిక తహసీల్దార్ కార్యా లయం నుండి వ ర దయ్యపాలెం బస్టాండ్ వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహి ంచడం జరుగుతుందని స్థానిక తహసీల్దార్ ఉదయ భా రతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓకార్యాలయ సి బ్బంది,పోలీస్ శాఖ,విద్యా శాఖ,ఇంకా అన్ని శాఖల ప్ర భుత్వ ఉద్యోగులందరు పాల్గొంటున్నారని తహసీల్దార్ ఉదయభారతి తెలిపారు.

## భీమా చెల్లింపులో నిర్లక్ష్యం తగదు:కోనేటి ఆదిమూలం



ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఆదిమూలం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**కుటుంబానికి దూరమయిన వ్యక్తి కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదన్న కారణంతో ప్రభుత్వాలు అమలు చేస్తున్న భీమా మొత్తాన్ని చెల్లించడానికి అధికారులు నిర్లక్ష్యం వహించడం పద్ధతి కాదని సత్యవేడు ఎమ్మెల్యే,టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు.వ్యక్తి మృతి చెందితే దహన క్రియలకు తక్షణం రూ 10 వేలను చెల్లించాల్సి ఉంటే, రాష్ట్రంలో ఎన్నికల కోడ్‌ను కారణంగా చూపి బాధిత కుటుంబాలకు నేటికీ తక్షణ సాయాన్ని అధికారులు అందివ్వలేదన్నారు.నారాయణవనం మండలం చిత్తూరుకండ్రిగ బాలయ్య(బీసీ),కేవీబీ పురం మండలం పెరిందేశం వెంకటేశం(ఎస్సీ),పిచ్చాటూరు మండలం నీరువాయి షణ్ముగం (ఎస్సీ)లు పేదవారే, 50 సంవత్సరాల లోపు వారే అని అన్నారు.వ్యక్తి మృతితో మానసికంగా, ఆర్థికంగా ఆ కుటుంబం ఎంత కష్టపడుతుందో అధికారులెందుకు అర్థం చేసుకోవడం లేదు అని అన్నారు. నారాయణవనం,కేవీబీ పురం,పిచ్చాటూరు ఎంపీడీవోలను, సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఫోన్‌లో సంప్రదించి,వెంటనే ఆర్థిక సాయం అందివ్వాలని సూచించినా ఎన్నికల కోడ్‌తో నగదు చెల్లించలేమన్న వారి సమాదానం చాలా బాధాకరం అన్నారు.నెల నెలా రేషన్,పిన్షన్ అందిస్తున్నాము.ఎన్నికలు వచ్చిందని ఆపేయడం లేదు.అలాంటపుడు భీమా చెల్లింపులో మాత్రం ఎన్నికల కోడ్‌ను అడ్డుగా చూపి పేదలకు అందాల్సిన నగదును ఆపడం సమంజసం కాదని కలెక్టర్ లక్ష్మీశా కు ఫోన్ చేసి వారి దృష్టికి తీసుకువస్తే,తన దృష్టికి రాలేదని, విచారి స్తామని ఆయన అన్నారు అని ఆదిమూలం అన్నారు.

కుటుంబ పెద్దను కోల్పోయి, పుట్టెడు బాధలో ఉన్న కుటుంబానికి చట్టపరంగా అందాల్సిన భీమా నగదును చెల్లింలేనపుడు, ఈ చట్టాలు ఎందుకు? చట్టసభలు ఎందుకు.?అన్నారు.రేషన్, పెన్షన్ పంపిణీ లాగా ప్రభుత్వం నుండి అత్యవసర పరిస్థితుల్లో అందే సాయానికి ఎన్నికల కోడ్‌ను అడ్డు చూపకుండా పేదలకు సమయానికి అందాల్సిన సాయాన్ని అధికారులు అందివ్వాలి అన్నారు. నియోజకవర్గంలోని మూడు మండ లాలలో మృతి చెందిన బాలయ్య,వెంకటేశం,షణ్ముగంల కుటుంబాలకు భీమా మొత్తంలోని అంత్యక్రియలకు అందివ్వల్సిన రూ 10 వేలను తక్షణం అందివ్వాల్సి కోనేటి ఆదిమూలం డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు వైకాపా ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప

# జిల్లాలో అన్ని స్థానాలు మావే

### - వైకాపా ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అసెంబ్లీ స్థానాలు, పార్లమెంటు స్థానాన్ని వైకాపా కైవసం చేసుకోనున్నట్లు వైకాపా చిత్తూరు పార్లమెంటరీ అభ్యర్థి రెడ్డప్ప తెలిపారు. సోమవారం స్థానిక వైకాపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా విజయకేతనం ఎగురవేస్తుందని తెలిపారు. మూడు, నాలుగు తేదీల్లో జగన్మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు చెప్పారు. మూడవ తేదీ పూతలపట్టు సమీపంలో బెంగళూరు తిరుపతి జాతీయ రహదారి వద్ద జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను నిర్వహించిన ఉన్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే రైల్వే బోర్డు సభ్యులుగా తాను కుప్పం నియోజకవర్గంలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం, అలాగే చిత్తూరు మెసానికల్ క్రీడా మైదానం ఎదుట రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వైకాపాచిత్తూరు అభ్యర్థి విజయానంద రెడ్డి, పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

# రేపు తల్లిపాల నిధి కేంద్రం ప్రారంభం



రోటరీ తల్లిపాలు నిధి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వివిధ కారణాలతో తల్లిపాలకు నోచుకోని పోషకాహారం లోపానికి గురవుతూ అనారోగ్యం కారణంగా మరణానికి గురవుతున్న శిశువుల మరణాలు తగ్గించాలని సంకల్పంతో రోటరీ తల్లిపాల నిధిని ప్రారంభిస్తున్నట్లు రోటరీ క్లబ్ చైర్మన్ టెంకాయల దామోదరం తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మదర్స్ మిల్క్ బ్యాంకు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మూడో తేదీ బుధవారం మెటర్నిటీ హాస్పిటల్లో రెండవ అంతస్తులో ఏర్పాటు చేశామన్నారు. దేశంలో వివిధ కారణాల వలన తల్లిపాలకు నోచుకోని సుమారు 8 లక్షల మంది చిన్నారులు ఉన్నారని, వీరంతా పోషకాహార లోపానికి గురవుతూ అనారోగ్యాలకు గురై శిశు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. శిశు మరణాలను తగ్గించే సంకల్పంతో రోటరీ గ్లోబల్ గ్రాండ్స్, గ్రీన్ టౌన్ రోటరీ క్లబ్, మలేషియా వారి సౌజన్యం అనలైజర్ తో కూడిన తల్లిపాల నిధిని మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ కుమార్ భాస్కర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నరసింహులు హాజరై ప్రారంభిస్తారన్నారు. ఇంతే కాకుండా ఎవరైతే ప్రసవం తరువాత తల్లిపాలు రాకుండా ఇబ్బందులు పడతారో వారికి రోటరీ క్లబ్ ద్వారా వాహన సదుపాయం కల్పించి తల్లిపాల కేంద్రంకు తీసుకెళ్లి తల్లిపాలను అందించి తిరిగి వారిని వారి ఇంటికి దిగబెట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కిషోర్, డాక్టర్ ఆసిఫ్ హేమచందర్, సోము రవికుమార్, మట్టా పురుషోత్తం రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, కరుణానిధి చిరిపిరెడ్డి, రాజేష్ కుమార్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

## పీవీఆర్ కుటుంబ సభ్యులతో తిరుపతి ఎంపీ గురుమూర్తి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి సోమవారం పివిఆర్ కుటుంబ సభ్యులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం అయ్యారు. రాబోవు ఎన్నికల్లో తమను ఎంపీగా, మధుసూదనరెడ్డిని ఎమ్మెల్యేగా గెలుపుకు సహకరించాలన్నారు. ఈ కుటుంబంతో మా ఊరు మన్నసముద్రానికి సన్నిహిత సంబంధం వుందన్నారు. పూర్వం మడుగుల స్వామిని, మా ఊరి నుండి పి.వి.ఆర్ కుటుంభం శ్రీకాళహస్తి కి తీసుకువచ్చారని వివరించారు. అంత మహనీయుడను ఆదరించిన మంచి కుటుంబం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ కుటుంబ సభ్యులు ప్రతాప్ రావు వి.పవార్, జనార్ధన్ రావ్ జె. పవార్, ముకుంద రావు జె.పవార్, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పి. జె. చంద్రయ్య శెట్టి, పిం ఏం చంద్ర, రత్నం రెడ్డి, వడ్లతాంగాల్ బాలాజీ, కిట్టు మేస్త్రీ, స్వర్ణ మూర్తి,జివి రమణ మూర్తి (స్వామి),పట్టాన్ ఫరీద్, జి.విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశం

- అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ



**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రస్తుతం జరగబోవు సాధారణ ఎన్నికలు 2024 నందు అత్యవసర శాఖల ఉద్యోగులకు వారు పోలింగ్ తేదీ నాడు విధులలో ఉండే అవకాశం ఉన్నవారికి సంబంధిత ఓటు కలిగిన ఆర్.ఓ, ఎఆర్ఓ వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించనున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులు వారు పోలింగ్ తేదీ మే13 న వారి శాఖల విధులలో ఉండి ఓటు ఆ దినం వేయలేని వారు సంబంధిత శాఖల నోడల్ అధికారి ద్వారా ఫారం 12డి పూరించి డిపార్ట్మెంట్ ఐ.డి, ఎపిక్ కార్డు జత పరిచి సదరు ఓటు కలిగిన ఆర్.ఓ, ఎఆర్ఓ కు ఏప్రిల్ 22 లోపు అందచేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి గారు సూచించిన తేదీలలో సంబంధిత ఆర్.ఓ, ఎఆర్ఓ వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, అప్పుడు సదరు ఉద్యోగులు వెళ్లి అక్కడ తమ ఓటును మార్క్ చేసి డ్రాప్ బాక్స్‌లో వేయాల్సి ఉంటుందనీ, ఆయా శాఖల హెచ్ ఓడిలతో కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 12 ఫారం పంపిన సదరు ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోకపోతే పోలింగ్ తేదీ మే 13న తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉండదని తెలిపారు. సాధారణ ఎన్నికల్లో అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తూ ఎన్నికల సంఘం నోటిఫై చేసిన నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు వారి శాఖ నుండి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసి సదరు వివరాలు త్వరితగతిన అందచేయాలని తెలిపారు. వారు పోస్టల్ బ్యాలెట్ విషయమై ఆయా శాఖల పరిధిలో ఉద్యోగులకు అవగాహన కల్పించి వారు సంబంధిత ఫారం 12డిని పూరించి, ఎపిక్, డిపార్ట్మెంట్ ఐడి జతపరచి నిబంధనల మేరకు ఏప్రిల్ 22 లోపు సంబంధిత ఆర్ఓ / ఎఆర్ఓ లకు అందేలా సంబంధిత శాఖల నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సాధారణ ఎన్నికల్లో అత్యవసర సేవలు అందించే 33 శాఖల వివరాలు.. 1.మెట్రో, 2. రైల్వే రవాణా (ప్రయాణికుల, సరుకు రవాణా) సేవలు, 3. పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ చేయబడిన మీడియా వ్యక్తులు 4. విద్యుత్ శాఖ, 5. 6. పోస్టల్ టెలిగ్రామ్, 7.దూరదర్శన్, 8. ఆల్ ఇండియా రేడియో, 9. రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కోఆపరేటివ్ సొసైటీలు, 10. ఆరోగ్య శాఖ, 11. ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్‌మెంట్, 12. విమానయానం, 13. రోడ్డు రవాణా సంస్థ, 14. అగ్నిమాపక సేవలు, 15. ట్రాఫిక్ పోలీస్, 16. అంబులెన్స్ సేవలు, 17. షిప్పింగ్, 18. ఫైర్ ఫోర్స్, 19. జైలు, 20. ఎక్సైజ్, 21. వాటర్ అథారిటీ, 22. ట్రెజరీ సర్వీస్, 23. అటవీ, 24. సమాచార, ప్రజా సంబంధాల శాఖ, 25. పోలీసు, 26. పౌర రక్షణ, హోంగార్డులు, 27. ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, 28. శక్తి, 29. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, 30. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో 31. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ 32. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్, 33. విపత్తు నిర్వహణ శాఖలను నోటిఫై చేయుచు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు ఆగితే ఆ పాపం చంద్రబాబుదే

### వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** ప్రతి నెలా ఒకటో తేదీ అవ్వ తాతలు,



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి, వైకాపా నాయకులు

వృద్ధులు వికలాంగులకు అందించే పెన్షన్ ని కుట్రపూరితంగా నిలుపుదల చేసేలా వాలంటీర్ల ద్వారా అందించే పింఛన్లపై తెలుగుదేశం పార్టీ కుట్రలు చేయడం సరికాదని వైకాపా ఎం ఎల్ ఏ అభ్యర్థి విజయానంద రెడ్డి వాలంటీర్ల వ్యవస్థ పై తెలుగుదేశం చేస్తున్న ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక వైకాపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నగర మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, వైకాపా నాయకులు జ్ఞాన జగదీష్, రాహుల్ రాజారెడ్డిలు మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శంగా వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతినెలా ఒకటో తారీకు నుండి 5వ తేదీ లోపుగా సామాజిక పింఛన్లు వాలంటీర్లు అందిస్తున్నారని తెలుగుదేశం తొత్తుగా వ్యవహరిస్తున్న కొందరు స్వార్ధపరుల ఫిర్యాదు మేరకు వాలంటీర్లను పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అరాచకాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు..

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణే లక్ష్యం

### -డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి

**గూడూరు, మేజర్‌న్యూస్:** 2024 జనరల్ ఎలక్షన్స్ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గూడూరు డిఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గూడూరు 1 టౌన్, 2 టౌన్ సిఐలు సిబ్బందితమ, 100 బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి గూడూరు 1 టౌన్ పరిధిలోని కటకరాజ వీధి, సివిసి పార్క్ రోడ్, రాజా వీధి, కుమ్మరి వీధి, మార్కెట్ సెంటర్, ఐసిఎస్ రోడ్, సొసైటీ కాలని, గూడూరు 2 టౌన్ పరిధిలోని అడవి కాలని, చవటపాలెం, బేల్దారి కాలని, దిగువ వీరారెడ్డి పల్లి, ఎగువ వీరారెడ్డిపల్లి, కోర్ట్ సెంటర్ ల నందు కవాతు, రూట్ మార్చ్ చేయుచూ ఓటర్లందరికి స్వేచ్ఛగా ఓటు వినియోగించుకొనుటకు, శాంతి భద్రతలు పట్ల నమ్మకం, భరోసా కల్పించడమయినది.



## ఘంటసాలకు పాలాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతినెల ఒకటో తేదీన ఘంటసాలకు పాలాభిషేకం చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సోమవారం రాయల సీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మధుర గాయకులు ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని పొన్నల జేజి రెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు సురేష్ స్వామి, టీచర్ తిరుమలయ్య, టి.సుబ్రమణ్యం రెడ్డి, చెంగల్ రావు, ఆది స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, పద్మనాభం పాల్గొన్నారు.



## శివాలయాల్లో పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక శివాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలువురు వైసీపీలో చేరిక



**పలమనేరు మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డ్ నీళ్ల కుంట గ్రామం నుండి క్యూ డిఎస్. రాజేష్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నుండి వైసీపీలో చేరడం జరిగింది. వారందరికీ పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ సమక్షంలో వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డిప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షిణితులై వారు పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఏఎంసి చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండిసుధా, క్యూడిఎస్. రాజేష్, ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన భాస్కర్ యాదవ్, డిష్ శేఖర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన ప్రముఖ ఫైనాన్సియర్ భాస్కర్ యాదవ్, వైకాపా నాయకుడు మాజీ గంగమ్మ గుడి డైరెక్టర్ డిష్ శేఖర్‌లు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అమరనాథరెడ్డి వారిరువురికి పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్‌వి బాలాజీ, కౌన్సిలర్ బిఆర్‌సి.కుమార్, ఆర్‌బిసి. కుట్టి, గిరి బాబు, నాగరాజు, ఖాజా, చాంద్‌బాషా, అఫ్రోజ్, మదన్, సుబ్బు, క్రిష్ణ , పంజాణి నాయకులు మురహరి రెడ్డి, బాబాజాన్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చికుక్క దాడిలో పశువులకు గాయాలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పిచ్చికుక్క వీరంగం సృష్టించడంతో మండలంలోని మాంబేడు గ్రామంలో పలు పశువులకు గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. రైతులు వివరాల మేరకు మాంబేడు గ్రామంలో పిచ్చికుక్క వీరంగం సృష్టించిందని, దీంతో సుమారు 18 పశువుల పైగా గాయపడినట్లు తెలిపారు. రాత్రులందు ఇళ్ల దగ్గర కాపలా ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వివరించారు. పిచ్చికుక్క కరిచిన పశువులకు మెరుగైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.

## నేడు తిరుపతిలో నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర నాయీ బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఉదయ్ ఇంటర్నేషనల్ హొటల్లో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం జరగనుందని ఆ సంఘం నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. నగరంలోని నాయీబ్రాహ్మణులు వారి కుటుంబ సభ్యులు సంఘం పెద్దలు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యల హాజరై ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా నాయీ బ్రాహ్మణులకు ఓ కమ్యూనిటీ హాలు సమస్యపై ప్రతి ఒక్కరు పరిష్కరించుకునే విధంగా అలాగే నాయి బ్రాహ్మణులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు తీసుకోవాల్సిన సలహాలు సూచనలు ఆత్మీయ సమ్మేళనంలో పెద్దలు కుల పెద్దలు మాట్లాడడం జరుగుతుందన్నారు. అలాగే నాయీ బ్రాహ్మణుల ఐక్యతకు సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిబ్యాల సుధాకర్ తెలియజేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా రాష్ట్ర నలుమూలల నుంచి నాయీ బ్రాహ్మణులు కుల పెద్దలు సంఘాల ప్రతినిధులు సభ్యులు పెద్ద సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఉద్యోగాలు సృష్టించేదిశగా విద్యార్థుల ఆలోచనలు సాగాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులు, సాంకేతిక రంగంలో జరుగుతున్న అభివృద్ధిని అనుసరించి యువ వ్యవసాయ విద్యార్థులు ఈ రంగంలో సాంకేతికతను ఉపయోగించుకుని ఉద్యోగాలు విద్యార్థుల ఆలోచనలు సాగించాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐకార్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.సి.ఆగర్వాల్ అన్నారు. శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్‌సి. ఆగర్వాల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. డాక్టర్ ఆర్సీ అగర్వాల్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత, పోషక భద్రత యువ వ్యవసాయ శాస్త్రవేత్తల చేతుల్లో ఉందని, ఆ దిశగా యువ శాస్త్రవేత్తలు గొప్ప ఆలోచనలు చేయాలని సూచించారు. పెరుగుతున్న జనాభా, తరుగుతున్న వనరులను దృష్టిలో ఉంచుకుని వివిధ వ్యవసాయ వాతావరణ పరిస్థితుల్లో అధిగ దిగుబడులు ఇవ్వగల సాంకేతికత మీద దృష్టి సారించాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఔత్సాహికులుగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ సహకారాల గురించి ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఇన్‌స్టిట్యూషనల్ డెవలెప్మెంట్ ప్లాన్ (ఐ.డి.పి) పథకంలో భాగంగా కళా శాలలో కల్పించిన సౌకర్యాలు, ఆధునిక వ్యవసాయ విధానాల గురించి, పరిశోధనల గురించి విదేశాల్లో పర్యటించిన అధ్యాపకులు, విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానంలోని ఆధునిక ప్రయోగశాలల్ని వారు పరిశీలించారు. భూసార, విత్తనోత్పత్తి ప్రయోగశాలలో పాటు కూరగాయల్లో పురుగు మందుల అవశేషాల గుర్తింపు, నానో టెక్నాలజీ తదితర ప్రయోగశాలల్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ వర్సిటీ డీన్ డాక్టర్ జి.కరుణాసాగర్, అగ్రి ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ ఎ. మణి, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి, పరిశోధనస్థానం ఇన్‌ఛార్జి ఎ.డి.ఆర్ డాక్టర్ మురళీకృష్ణ, పరిశోధన ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి డాక్టర్ డాక్టర్ పి.సుధాకర్, పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.వి.సత్యగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.




# సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టండి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** “పల్లెలో పర్యటిస్తూ.. కనిపించిన ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల అక్కడి జనం ఆత్మీయతను చాటుతున్నారు. ప్రతి ఇంటా హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు.. మే 13న జరిగే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని మాట కూడా ఇచ్చారు.” తిరుపతి రూరల్ మండలం సప్తగిరి నగర్ పంచాయతీ పరిధిలో సోమవారం “మీతోనే మీ మోహిత్” కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని, అందుకు చంద్రగిరిలో తన అన్నయ్య మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించి గజ మాలతో సత్కరించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును స్థానిక జనం గుర్తు చేసుకుని మోహిత్ ను ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు.

**అంతటా.. అపూర్వ స్వాగతం..**

చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమం గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి బిడ్డను తమ ఇంటి బిడ్డగా ఆదరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుంది

**- రాష్ట్ర అధికార ప్రతినిధి పూతలపట్టు ప్రభాకర్**

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని, అసెంబ్లీ పార్లమెంట్ స్థానాలతో కలిపి పోటీ చేయడం ఖాయమని రాష్ట్ర అధికార ప్రతినిధి పూతలపట్టు ప్రభాకర్, ఏపీసిసి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పి.అనిల్ కుమార్ సోమవారం పూతలపట్టు నియోజకవర్గ పర్యటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూతలపట్టు ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని,ప్రజాభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ 9 గ్యారంటీ మేనిఫెస్టో పథకాలను ప్రజల వద్దకు తీసుకు వచ్చిందని, 1వ గ్యారెంటీ కాంగ్రెస్ అధికారంలో వస్తె రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హొదా, గ్యారెంటీ అధికారంలో వచ్చిన వెంటనే హొదా అమలు చేస్తామని, మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద మహిళలకు ప్రతి నెల 8500 ఇస్తామని, ఏడాదికి లక్ష రూపాయలు, ఇది మహిళకు బరోసా ఇచ్చే పథకం అని, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ ఉంటుందని, పెట్టుబడి మీద 50 శాతం లాభంతో కొత్త మద్దతు ధర కల్పిస్తామని, ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కనీస వేతనంరోజుకు 400రూపాయలు ఇస్తామని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య ను అందిస్తామని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25లక్షల ఉద్యోగాల భర్తీ చేపడతామని, ఏపీకి షర్మిలమ్మ ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సంతకం ఉద్యోగాల కోసం ఫైళ్లపై సంతకం చేయనున్నట్లు, ఇళ్లు లేని ప్రతి పేద కుటుంబానికి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్కా ఇళ్లు నిర్మిస్తామని, ఇంట్లో ఎంత మంది పెన్షన్ కు అర్హత ఉంటే వారందరికీ పెన్షన్ అమలుపరిచే విధంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ 4 వేల రూపాయల పెన్షన్,వికలాంగులకు 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ మేనిఫెస్టో ప్రకటించారు. ప్రజలు ఆలోచించి తమ ఓటును హస్తం గుర్తుపై ముద్రించి తమ హక్కులను కాపాడుకునే విధంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, చిత్తూరు జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని రాష్ట్ర అధికార ప్రతినిధి పూతలపట్టు ప్రభాకర్ తెలిపారు.



## పేదలకు చీరలు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి హెల్పింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా, హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ బాషా ఆధ్వర్యంలో 147 నెల సేవా కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, డిఎస్పి ఉమామహేశ్వరరావు పాల్గొని పేదలకు, ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులను మహిళలకు 200 చీరలు, హెల్పింగ్ హాండ్స్ సంస్థలో పనిచేస్తున్న మహిళలకు రంజాన్ పండుగ పురస్కరించుకొని వారి కుటుంబానికి కావాల్సిన పట్టు వస్త్రాలను, పండుగ సామాగ్రిని అందజేశారు. డీఎస్పీ ఆర్డిఓ మాట్లాడుతూ 147 నెలలుగా ప్రజలకు తన వంతు సేవా తాత్పర్యంతో నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తూ, సేవచేస్తున్న హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునిర్‌బాషాకు అభినందనలు తెలియజేశారు, శ్రీకాళహస్తీశ్వరుడు ఆయనకు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, అందజేయాలని ఇలాంటి మహోన్నత వ్యక్తికి దేవుడు సిరిసంపదలు అందజేస్తే, మరింత మందికి సేవలుచేసే పేదలను ఆదుకునే విధంగా ఉంటుందని, ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమంలో, తాము పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది అంటూ ఆనందం వ్యక్తం చేశారు,.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు బాబా ఫరీద్, న్యాయవాదిరాజేశ్వరరావు, యోగ అభ్యాసకురాలు సుజాత, వివేకానంద పాఠశాల ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ వెంకటేశ్వరరావు



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలం ఈఓపిఆర్‌డిగా విధలు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు సోమవారం ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వరరావును మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఘనంగా స్వాగతం పలికి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకాడు సచివాలయం కార్యదర్శి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం అభివృద్ధికి ఆటంకం కారాదు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైకల్యం అభివృద్ధికి ఆటంకం కారాదని శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బ్రైట్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ నందు సోమవారం మొదటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ బుద్ధి మాంద్యం కలిగిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. వీరికి వ్యాయామంతో పాటు చదువుకునేందుకు కావలసిన వసతులను కల్పించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది బుద్ధి మాన్యం కలిగిన వారు, అంగవైకల్యం కలిగిన వారు ఎన్నో అద్భుతాలు సృష్టించి చరిత్రపుటల్లో నిలిచినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్పీచ్ తెరపిస్ట్ కే . సూర్య వెంకట సాయి దంత వైద్యులు శివ ప్రసాద్, చార్టర్డ్ అకౌంటెంట్ శశి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీలా క్రిష్ణారెడ్డి ఆకస్మిక మరణం

**- నివాళులర్పించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

రామచంద్రపురం, మేజర్‌న్యూస్: మండలంలోని పాతవేప కుప్పం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పంచాయతీ కన్వీనర్ సుబ్రమణ్యం రెడ్డి(మణి రెడ్డి) కుమారుడు నీలా క్రిష్ణారెడ్డి (24) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గ్రామానికి చేరుకుని లీలా కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ హిమాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, శేఖర్, పురుషోత్తం రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, లీలా కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



# గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా...

## సూళ్లూరుపేట టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ



**నాయుడుపేట మేజర్ న్యూస్:** మండలం లోని కూచివాడ, కల్లిపేడు, పండ్లూరు పంచాయతీలలో సోమవారం తెలుగుదేశం, జనసేన, బిజెపిల ఉమ్మడి శాసనసభ అభ్యర్థిని డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రచార కార్యక్రమం నిర్వహించి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ అభ్యర్థినిగా తనని గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఇం టింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టబోతున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. స్థానిక గ్రామ నాయకులను అడిగి స్థానిక సమస్యలు తెలుసుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సత్వరమే పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రా మస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పరసా వెంకటరత్నయ్య , క్లస్టర్ ఇంచార్జ్ పేరంశెట్టి శ్రీరాంప్రసాద్, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, దార్ల రాజేంద్ర, సుంకర కృష్ణయ్య, అరటికా యల కృష్ణయ్య, వేమాల మస్తానయ్య, హుస్సే ను, కాపులురు చక్రపాణి, సుబ్బరాయుడు, పరస వెంకటరాజా, సుజాతమ్మ, భవాని కన్నమ్మ, చిరంజీవి ప్రభాకర్ నాయుడు మనీ దయాకర్ నాయుడు గుడ్లూరు సుమంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ సభను విజయవంతం చేయాలి

## - నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని బాలకృష్ణరెడ్డి సేవ క్షేత్రంలో జరిగిన గూడూరు నియోజకవర్గం వైకాపా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి వైకాపా అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెన్నుపోటుదారుడని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకులను, ప్రజలను ఆదరిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, గతంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావుకి గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను కూడా ఓకే చెప్పానని తర్వాత అభ్యర్థిగా ప్రకటించినప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెప్పిన విధంగా మంచి మెజార్టీతో గెలిపించామని, ఇప్పుడు పార్టీ వదిలి వెళ్లారని, వీళ్ళందరికీ సరే సరైన సమయం ఎన్నికల ద్వారా ప్రతి ఒక్కరూ ఓటు కోసం వస్తే తరిమి కొట్టాల్సిన సమయం వచ్చిందని కార్యకర్తలకు ఆయన సూచించారు. వాకాడు నా సొంత గ్రామమైనవాకాడు మండలంలో ప్రతి ఒక్కరు నా హృదయంలో ఉంటారని, ఈ సందర్భంగా తెలిపారు, టిడిపిని బిజెపి జనసేన కూటమి తోడుదొంగలను ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలందరికీ ఆయన సూచించారు, నాలుగో తేదీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయుడుపేటకు వస్తున్నారని ఆ సభను దిగ్విజయంగా విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. మేరిగ మురళి మీ మనిషి ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ తీసుకురావాలనే కార్యకర్తలకు ఆయన సూచించారు. మీ అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుకున్నాను అన్నారు.



**: పార్టీని వీడే వారికి ప్రజలు ఓటు వేయరు**

**: ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళి**

పార్టీని వదిలి వేరే పార్టీలో చేరి తల్లి లాంటి పార్టీని తిట్టే వాళ్ళకి ప్రజలు ఎవ్వరు ఓటు వేయరని, అటువంటి నాయకులు కు పుట్టగతులు ఉండవని గూడూరు వైకాపా అభ్యర్థి మేరీగా మురళీధర్ అన్నారు.వాకాడులో బాలకృష్ణ సేవ క్షేత్రంలోని గూడురు నియోజక వర్గ అభ్యర్థి మేరీగ మురళీధర్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో గూడూరు నుండి తాను పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ తమ ఓటు ద్వారా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు, గతంలో వైఎస్ఆర్సిపి పార్టీ లో ఎమ్మెల్యేగా గెలిచి , పార్టీని వదిలి వేరే పార్టీలో చేరి తల్లి లాంటి పార్టీని తిట్టే వాళ్ళకి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ఎద్దేవ చేశారు, వైఎస్ఆర్సిపి అధినేత గతంలో ఎమ్మెల్యేలకి బిక్ష పెట్టిన అమ్ముడు పోయే తత్వం నాది కాదని, నేను మట్టి మనిషిని కాదు, మనసున్న మనిషిని నిరూపించుకుంటానని, ఒకసారి నన్ను ఎమ్మెల్యేగా చేయండి మీలో ఒకరుగా ఉంటూ పని చేస్తానని మెరుగు మురళీధర్ కార్యకర్తలకు సూచించారు. ప్రజలు గుర్తుంచుకోవాల్సిన సమయం వచ్చిందని త్వరలో మీ ముందుకు బస్మాసురులు తోడుదొంగలుగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమా ర్, ప్రస్తుతా ఎమ్మెల్యే, పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు మీ ముందుకు ఓట్లు కోసం వస్తారని ఓటు ద్వారా తరిమి కొట్టాల్సిన సమయం వచ్చిందని గూడూరు వైకాపా అభ్యర్థి మురళీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, వెంకటరత్నమ్మ, పాపా రెడ్డి రాజ శేఖర్‌రెడ్డి, నాగరాజు, వెంకటరత్నం,శంకరమ్మ, సుధాకర్ నాయు డు, మాజీ ఏంసి చైర్పర్సన్ నాగభూషణం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటరమణయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న కారు సీజ్



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్గా:** రూరల్ పరిధిలోని చెన్నూరు గ్రామం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న కారును రూరల్ పోలీసులు గుర్తించి అందులో ఉన్న 30 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు వాహనాల తనిఖీల్లో భాగంగా గూడూరు మండల పరిధిలోని తిప్పవరపాడు సెంటర్,పెట్రోల్ బంకు,చెన్నూరు బస్టాండ్ ప్రాంతాల్లో అనుమానంగా వున్న తెలంగాణా రిజిస్ట్రేషన్ తో కారు ను గుర్తించి తనిఖీ చేయగా అందులో హైదరాబాదు కు చెందిన చెరుకూరు దననుంజయ అనే వ్యక్తి చెన్నూరు లో పెళ్లి చేసుకుని 30 మద్యం సీసాలు చెన్నూరు మద్యం షాపు నుంచి కొనుగోలు చేసుకుని వెళుతున్నట్లు గుర్తించారు. కారును,మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, వ్యక్తి పైకేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.



# శ్రీవారిని దర్శించుకున్న అహోబిలం పీఠాధిపతి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని అహోబిల పిఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశికన్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ మహా ద్వారం వద్ద చేరుకున్న శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశికన్ కు ఆలయ అధికారులు., ఆలయ అర్చకులు ఇస్తికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసారు. దర్శనానంతరం యతీంద్ర మహదేశికన్ ని ఆలయ అధికారులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశికన్ మాట్లాడుతూ అహోబిల మఠంపై మాజీ ప్రధాన అర్చకులు రమణధీక్షితులు చేసిన వాఖ్యలను ఖండించారు. అహోబిల దేవస్థానంకు మఠం తరపునే ఆభరణాలు చేయించామని గుర్తు చేశారు. అలాంటి మఠం దేవస్థానం నుంచి ఎలాంటి ఆర్ధిక సాయాని పొందదని స్పష్టం చేశారు. అహోబిలాన్ని టిటిడి ఈవో దర్మారెడ్డి గత ఐదు సంవత్సరాలలో ఏప్పుడు రాలేదని స్పష్టం చేశారు. దేవస్థానంలో గుప్తనిధులు కోసం ఎలాంటి తవ్వాకాలు జరగలేదని తెలిపారు. రమణధీక్షితులు ఇలాంటి ఆరోపణలు ఎందుకు చేసాడో వారికే తెలియాలన్నారు.

# ఓటుహక్కుకు చివరి అవకాశం

- ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా అర్హులే
- ఈ నెల 14 లోగా దరఖాస్తు చేయాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం దేశమంతా ఎన్నికల సీజన్. పార్ల మెంటుతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండటంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం తారాస్థాయికి చేరుకుంది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా, మరికొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలు వడి నామినేషన్ల పర్వం ప్రారంభం అవుతుంది. మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకొనే సువర్ణావకాశం ఇది. ఈ మహాక్రతువులో మనం కూడా భాగస్వాములు కావాలంటే, కేవలం ఓటు హక్కును కలిగి ఉంటే చాలు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. అత్యంత విలువైన, అమూల్యమైన ఓటుహక్కును పొందడానికి ఇప్ప టికీ అవకాశాన్ని కల్పిస్తోంది మన ఎన్నికల కమిషన్. ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా ఓటరుగా తమ ఓటు హక్కును వినియో గించుకునేందుకు అర్హులే. దేశంలో 18 సంవత్సరాలు దాటిన భారత పౌరులందరికీ ఓటుహక్కు కల్పిస్తోందీ మన రాజ్యాంగం. దీనికి దర ఖాస్తు సమర్పించడం ఒక్కటే పౌరులు చేయాల్సిన పని. ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండినవారందరికీ ఓటు హక్కు పొందే అవకాశాన్ని కల్పించారు. వీరంతా ఈ నెల 14వ తేదీలోపల దరఖాస్తు చేసుకోగలిగితే, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభిస్తుంది. ఆ తరువాత ధరఖాస్తు చేసినా, ఈ ఎన్నికల్లో ఓటు చేసే అవకాశం మాత్రం ఉండదు. కొత్త ఓటు కోసం ఈ నెల 14వ తేదీ లోపల వచ్చే ధరఖాస్తులను మాత్రమే పరిశీలించడం జరు గుతుంది. వాటిని పదిరోజుల్లోగా పరిశీలించి, అర్హత ఉంటే ఓటర్ల జాబితాలో చేరుస్తారు. వీరికి మే 13న జరిగే ఎన్నికల్లో ఓటువేసే అవ కాశం లభిస్తుంది. ఏప్రిల్ 14 తరువాత వచ్చే దరఖాస్తులను మాత్రం ఎన్నికల తరువాత మాత్రమే పరిశీలిస్తారు. వాస్తవానికి నామినేషన్లను దాఖలు చేసే వరకు ఓటు నమోదుకు ధరఖాస్తు చేసే అవకాశం ఉంది. అయితే వచ్చిన వాటిని పరిశీలించి, జాబితాల్లో చేర్చడానికి పది రోజుల సమయం పడుతుంది కాబట్టి, ధరఖాస్తు చేయడానికి చివరి తేదీ ఏప్రిల్ 14గా నిర్ణయించారు.

**ఎలా ధరఖాస్తు చేయాలి ?**

18 ఏళ్లు నిండినవారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా, బి ఎల్వో



ద్వారా ఫారమ్ 6లో దరఖాస్తు చేయాలి. వచ్చిన దరఖాస్తులను పది రోజుల్లో పరిశీలన పూర్తిచేసి, నిర్ణయం తీసుకుంటారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారి పేర్లను అనుబంధ జాబితా ద్వారా, అలాగే చని పోయినవారు, ఆబ్‌సెంటీస్, బదిలీ ఓటర్ల వివరాలను ఏఎస్‌డి జాబి తాలో నమోదు చేసి, ఆయా పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారుల కు అందజేస్తారు. ఇప్పటికే ఓటు కోసం దరఖాస్తు చేసి, ఓటుహక్కు పొందిన వారికి ఓటరు గుర్తింపు కార్డులు పంపించారన్నారు.

**ఇదే చివరి అవకాశం: కలెక్టర్**

కొత్తగా ఓటుహక్కు పొందడానికి, అర్హత ఉన్నవారంతా ఈ నెల 14వ తేదీలోగా ఓటుకోసం ధరఖాస్తు చేసుకోవాలి. వాటిని పరిశీలించి 10 రోజుల్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వీరికి మాత్రమే వచ్చే ఎన్నికల్లో కొత్తగా ఓటువేసే అవకాశం లభిస్తుంది. ఓటు వజ్రాయుధం లాంటిది. అర్హత ఉన్నవారంతా ఓటు హక్కు పొందడమే కాకుండా, ఎన్నికల్లో ఖచ్చితంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి.

# పెన్షన్లు చెల్లించలేకపోయిన జగన్ సర్కార్

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** వైకాపా ప్రభుత్వం సామాజిక పెన్షన్లను చెల్లించడంలో విఫలం అయిందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ మాట్లాడుతూ అధికార వైకాపా ప్రభుత్వ పాలనలో సామాజిక పెన్షన్ ల సొమ్మును వైకాపా అనుచరులుగా ఉన్న కాంట్రాక్టర్లకు చెల్లించడం ద్వారా ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించాల్సిన పెన్షన్ చెల్లించలేక పోయారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఉమ్మడి కూటమి తో ఉన్న తెలుగుదేశం, జన సేన, బిజెపి ప్రభుత్వం అధికారం లోకి రావాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి గా రావాలని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# తిరుమల శ్రీవారికి పరదాలు వితరణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయం లో నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా వీటిని అందచేశారు. కాగా గత 26 సంవత్సరాలుగా పరదాలు ఇవ్వడం జరుగు తుంది అన్నారు. వీరిని 60 రోజులుగా గోవిందమాల ధరించి తయారు చేసినట్లు చెప్పారు.



# నా బిడ్డను ప్రజాసేవకు అప్పగిస్తున్న.. ఆశీర్వదించండి

**- పేదల కోసం పరితపిస్తున్న ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి : డిప్యూటీ సీఎం నారాయణస్వామి**

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎస్ఆర్‌పురం చాయతీలో ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం పాల్గొన్నారు ఎస్ఆర్ పురం గ్రామాల ప్రజలు అడుగడుగునా హారతి పల్లాలతో గజమాలతో డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి జీడి నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి కుప్పయ్య దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్వాగతం పలికారు. ఈ





సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి సీఎం జగన్ లక్ష్యమని, అనుక్షణం పేదల కోసం పరితపిస్తున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు. మోసాల మేనిఫెస్టోను చూసి ఓటేయకండి అభివృద్ధిని చూసి ఓటు వేయం డి నా కుమార్తెను ప్రజాసేవకు పంపిస్తున్న నన్ను ఆశీర్వదించినట్లే నా కుమార్తెను ఆశీర్వదించండి అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మీ మాట్లాడుతూ మహిళా పక్షపాతి జగ నన్న అని, అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉండాలన్నదే జగనన్న ధ్యేయం అని, రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం కావాలంటే రానున్న ఎన్నికల్లో జగన్ ను మరోసారి సీఎం చేసుకుందామని తెలిపారు. సీఎం జగనన్న తన ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీ లను దాదాపు 99% నెరవేర్చిన ఘనత ఆయనదేనన్నారు. పేద ప్రజల ప్రగతిని చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. నియోజకవర్గంలో తన నాన్న అయిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఎంతో అభివృద్ధి చేశారని ప్రజలందరి దగ్గర మంచి పేరు తెచ్చుకున్నారని అదే బాటలో నడుస్తూ ప్రజా జీవితం సాగిస్తానని అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి ఎంపీపీ సరిత జనార్ధన్ మండల కన్వీనర్ మనీ మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి దిలీప్ రెడ్డి ఐశ్వర్య శివయ్య సిద్దయ్య మునిరాజు నాయుడు మహేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



# అవ్వ తాతలను చంపాలని చూస్తున్న జగన్

**- పింఛన్ పంపిణీ అడ్డుకుంటున్నది వైసిపినే**

**- రాష్ట్ర ఖజానాలో రూపాయి లేకుండా ఖాళీ చేసిన ఘనుడు జగన్ : తెలుగు యువత ఆరోపణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తల్లి, చెల్లిని తరిమేసి బాబాయిని చంపేసి, తన స్వార్థం కోసం అవ్వ తాత పింఛన్లు ఆపేసి ప్రపంచంలో ఎవ్వరూ చేయని నీచ రాజకీయాలకు పాల్పడుతూ శవాలపై అధికారంలోకి రావాలని ఆరాటపడుతున్న వ్యక్తి సీఎం జగన్ అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆరోపించారు. పింఛన్లు ఇవ్వమని చంద్రబాబు లేఖలు రాస్తే దానిని వైసిపి అడ్డుకుంటూ చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఆరోపించడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. చంద్రబాబుపై వైసీపీ చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ సోమవారం ప్రె స్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వానికి జగన్ కు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జవహర్ రెడ్డి తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న విషయాన్ని ఐఏఎస్ అధికారికి తెలియదా అని ప్రశ్నించారు. సచివాలయాలకు వెళ్లి వృద్ధులు పెన్షన్ చెప్పడం బాధాకరమన్నారు. ఈ నెపంతో అవ్వ తాతలను చంపాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తుందన్నారు. వాలంటీర్ల నుంచి వృద్ధులకు సందేశాలు పంపించి అవ్వ తాతలను ఆందోళనకు గు రి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందుతున్న అవాతాతలకు చంద్రబాబు పెన్షన్లు ఇవ్వమన్నారే తప్ప ఇవ్వద్దని ఎవరికి లేఖలో రాయలేదన్నారు. చంద్రబాబు ఇంటి వద్దకే వెళ్లి అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వాలని చెప్పింది నిజం కాదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కావాలని చంద్రబాబుపై బురదజల్లేందుకు ఈ విధంగా అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని, చంద్రబాబు లేఖను వక్రీకరించి తన స్వార్థం కోసం వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. గతంలో 200 పింఛన్ ను 2000 రూపాయలు చేసింది చంద్రబాబునని గుర్తు చేశారు. 2000 ఇచ్చే 3000 చేస్తామని విధి లేఖ జగన్ ప్రకటించారన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులకు ఈ ఎన్నికల తర్వాత 4000 పింఛన్ ఇస్తామని చంద్రబాబు మాట ఇస్తూ పింఛన్ ను ఇంటి వద్దకే అందజేస్తామని ప్రకటించారని తెలిపారు. దీనితోపాటు మొదటి నెల రెండో నెల తీసుకోకపోయిన మూడోవ నెలలో కూడా పింఛన్ తీసుకోవచ్చని చంద్రబాబు తెలియజేశారు. అలాగే ఆంక్షలు లేని పింఛన్ అమలు పరుస్తూ దీనిని మేనిఫెస్టోలో పెట్టడం నిజం కాదా అని వైసీపీని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి సచివాలయాల్లో పింఛన్ పంపిణీ చేయమని చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న జవహర్ రెడ్డి జగన్ కు దగ్గర బంధువు అని స్పష్టం చేశారు. వెంటనే జవహర్ రెడ్డిని తొలగించాలని, ఆయన వ్యవహార శైలి ఆందోళనకరంగా ఉందన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్ పంపిణీ చేయలేరా.? రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయాలు మొత్తం 15005, పింఛను లబ్దిదారులు 64 లక్షలు మంది ఉన్నారు.ఒక్కో సచివాలయం పరిధిలో సరాసరి 427 మంది లబ్దిదారులు ఉన్నారని, 11 మంది ఉద్యోగులు ఒక్కొక్కరూ 38 మందికి పింఛన్ అందజేస్తే గంటలోపు పూర్తి చేయొచ్చు అన్నారు. పెన్షన్ దారుల పూర్తి వివరాలు అన్ని మీ దగ్గరే ఉన్నాయి కదా .? మరి ఎందుకు పెన్షన్ల పంపిణీ ఆలస్యం చేయాలని అనుకోవడం ప్రభుత్వ కుట్రనే అన్నారు. పెన్షన్ పంపిణీలో రాజకీయం చేయాలని చూస్తున్నారు. వైసిపికి కోవర్టుగా చీఫ్ సెక్రటరీ మారారన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం తక్షణం పెన్షన్లు విడుదల చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. వాలంటీర్లు వైసిపి కార్యకర్తలు అని విజయ్ సాయి రెడ్డి చెప్పింది అవునా కాదా అని ప్రశ్నించారు. మరి వైసీపీ కార్యకర్తలను పింఛన్ అమలు చేయవద్దు అని చెప్పడం తప్పు ఎలా అవుతుందన్నారు. వాలంటీర్లు ఒకసారి ఆలోచించాలని, మిమ్మల్ని ప్రభుత్వంలో భాగస్వాములు చేసి ఉంటే ఎలక్షన్ కమిషన్ మీపై ఎందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. మిమ్మల్ని జగన్మోహన్ రెడ్డి వాడుకొని వదిలేస్తున్నారని ఈ విషయాన్ని వాలంటీర్లు గమనించాలన్నారు. ఇప్పటికైనా వాలంటీర్లు కళ్ళు తెరిచి తమకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలన్నారు. ప్రభుత్వానికి వత్తాసు పలకాలని చూస్తే నష్టపోయేది మీరే, వాలంటీర్ వ్యవస్థను బలోపేతం చేస్తానని చంద్రబాబు మాటిచ్చారు. మీ భవిష్యత్తు కూడా బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అని చెప్తారు. సజ్జల రామకృష్ణారెడ్డి ట్రాప్ లో మీరు పడద్దండి అవ్వ తాతలను ఇబ్బంది పెట్టద్దని కోరారు. వాలంటీర్లు వైసిపి కోవర్టులుగా వ్యవహరిస్తు న్నారని ఇప్పటికే మీపై చెడ్డ పేరు వస్తోందఅని, మీ సేవలను రాజకీయాలకు వాడుకుంటున్నారని, మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అని చంద్రబాబు మాట ఇచ్చారు. సిద్ధం సభలలో మా జీవితం నాశనం చేశారని జగన్ ను నిలదీయాలని వాలంటీర్లకు సూచించారు. అనంతరం తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబును విమర్శించే స్థాయి బియ్యపు మధుసూదన్ రెడ్డికి లేదన్నారు. శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తానంటూ కేవలం స్మశాన వాటిక, లైబ్రరీ నిర్మిస్తే నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందినట్టా అని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే ఎస్ ఎస్ కెనాల్, ఏర్పేడు బిహెచ్ఎల్ ప్రారంభించి స్థానికులకు ఉపాధి కల్పిస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కనిపిస్తామని చెప్పి మోసం చేసింది ఎవరు అని ప్రశ్నించారు. సాండ్, ల్యాండ్ మాఫియాని నియోజకవర్గంలో ఎనక నుండి నడిపించింది ఎవరో ప్రజలు అందరికీ తెలుసని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో న్నామినేషన్లను ఇన్ ఎలిజిబుల్ చేసి నేడు అదే అధికారులతో ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసిపికి నియోజకవర్గంలో అనుకూలంగా వ్యవ హరిస్తున్న సెక్టరల్ అధికారులను తక్షణం తొలగించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్పీ శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్ర తినిధి తోట వాసు, నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, రఫీ, రంజిత్ నాయుడు, శ్రీరామ్ బాబి, సంతోష్ రాయల్, లోకేష్ రాయల్, దిలీప్ రాయల్, గోపి, నవీన్, గుణ, నాగరాజ పాల్గొన్నారు.

## రైలు క్రింద పడి ఉపాధ్యాయుడి మృతి



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు మండలం వెందోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడు కృష్ణప్రసాద్ సోమవారం ఉదయం గూడూరు రైల్వే స్టేషన్ లో బిట్రగుంట – చెన్నై మెమూ రైలులో ప్రయాణిస్తూ గూడూరులో రైలు దిగే క్రమంలో, ప్రమాదశావత్తు జారిపడి మృతిచెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.కొండపి కృష్ణప్రసాద్ ఉత్తమ ఉపాధ్యాయులు. గూడూరు నివాసి.డిగ్రీ వరకు గూడూరులో, బి.యిడి., నెల్లూరు గవర్నమెంట్ కాలేజీలో చదివి, ఆ తర్వాత ఎమ్మెస్సీ(ఫిజిక్స్), ఎమ్మెస్సీ (మ్యాథ్స్) చేసి, పి.హెచ్.డీ. కొనసాగిస్తున్నారు. 2005లో స్కూల్ అసిస్టెంట్ (పి.యస్.) నియామకమై, చుంచులూరు, బద్వేలు–వెంకన్నపాళెం, మహమ్మదాపురంలలో పనిచేసి, ఇటీవలనే కన్వర్షన్ మీద మ్యాథ్స్ కు.మారి, గూడూరు మండలం వెందోడు యు. పి. స్కూల్లో పనిచేస్తున్నారు. గతంలో కొన్ని ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలకు రిసోర్స్ పర్సన్ గా కూడా పని చేశారు. వారి అకాల మరణం ఉపాధ్యాయ లోకానికే కాక, విద్యాశాఖకు కూడా తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలిగించమనీ, శోకతప్త హృదయులైన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించమనీ ఉపాధ్యాయ సంఘాలు భగవంతుని ప్రార్థిస్తున్నారు.

## సర్పంచ్ వార్డు మెంబర్లతో సహా వైకాపా నుండి టిడిపిలోకి జంప్

**డక్కిలి మేజర్ న్యూస్ :**

డక్కిలి మండలం లింగసముద్రం గ్రా మ సర్పంచ్ పారి వెంకటసుబ్బయ్య, డక్కిలి గ్రామ ఉపసర్ప ంచ్ భారతాల లక్ష్మీ తులసి, వార్డు మెంబర్లు జయమ్మ, చిన్న రమణయ్య, పద్మమ్మ దళిత లీడర్ సర్వేపల్లి రత్నయ్య మరి యు 10 కుటుంబాల వారు వైకాపా నుండి టిడిపి కండువా కప్పుకున్నారు. అదేవిధంగా దేవులపల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకటరమణారెడ్డి, లింగసముద్రం వేముల నాగయ్య నాయుడు సోమవారం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమక్షంలో వీరంతా టిడిపిలోకి రావడం జరిగింది. డక్కిలి గ్రామపంచాయతీ ఇప్పటికే వైకాపా నాయకత్వ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో భారీగా ఆ గ్రామం నుండి టిడిపిలోకి వెళ్లడంతో ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశకు గురయ్యారు. 5వ తేదీ వెంబులూరు, దేవుడు వెల్లంపల్లి, మాధవాయపాలెం, వెలికల్లు, పలుగోడు, అల్తూరుపాడు మరి కొన్ని గ్రామాల నుండి వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు ఉంటాయని అందుకు డక్కిలి వేదికగా అన్ని ఏర్పాట్లు జడ్పిటిసి రామచంద్ర నాయుడు, టిడిపి మండల ప్రెసిడెంట్ పోలం రెడ్డి కోటేశ్వర్ రెడ్డి, చెలికిం భాస్కర్ రెడ్డి సీక్రెట్ ఆపరేషన్ చేపట్టారు. తన కుమార్తె సాయి లక్ష్మీ ప్రియ గెలుపు కోసం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుని గెలుపే లక్ష్యంగా కురుగొండ్ల రామకృష్ణ పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, పోలం రెడ్డి కోటేశ్వర్ రెడ్డి, చెలికం భాస్కర్ రెడ్డి, డక్కిలి చంద్ర రెడ్డి, మచ్చల వేణుగోపాల్, వెంకటాద్రి, పి పి చౌదరి, రమేష్ నాయుడు,చిరంజీవి,పిల్లి శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.



## పింఛన్లు పంపిణీ చేయలేకం ప్రతిపక్షాలపై బురద చల్లడమా!

**గూడూరు,మేజర్ న్యూస్.** పట్టణం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి పెన్షన్ దారులకు వాలంటీర్ల ద్వారా కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతిలో పెన్షన్లు అందజేయాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అయితే వైసిపి నాయకులు సాక్షాత్తు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ తెలుగుదేశం పార్టీ కారణంగా నిలి చిపోయిందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు గూడూరు నియోజకవర్గ పరిధిలోని 40 వేల మందికి పైబడి పెన్షన్ మొత్తం సుమారు 10 కోట్ల 62 లక్షల రూపాయలు ఏప్రిల్ ఒకటో తేదీన చెల్లించాల్సి ఉండగా అందుకు సంబంధించి గూడూరు ట్రెజరీ ఖాతాలో డబ్బులు జమ అయ్యాయా అయితే రుజువు చేయమని సునీల్ కుమార్ సవాల్ విసిరారు . పెన్షన్ దారులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఉండడంతో వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తూ పెన్షన్ దారులను మభ్యపెడుతున్నారని వ్యక్తం చేశారు . టిడిపి ముఖ్య నాయకులు శీల ం కిరణ్ కుమార్ భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు చెంచురామయ్య రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జేడీ నెల్లూరు థామస్ విజయం కోసం ఎదురుచూస్తుంది

**జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ యుగంధర్**



**కార్వేటినగరం,మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవ ర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ విజయం కోసం ఎదురుచూ స్తుందని గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ యుగం ధర్ మాట్లాడుతూ పరిసరాలను కనిపెట్టిన శాస్త్రజ్ఞులు, నోబెల్ బహుమతి నందుకున్న అధిక శాతం మేధా వులు అమెరికాలో పు ట్టినవారే. దానికి కారణం అక్కడ పరిస రాల ప్రభావమే తప్ప, అమెరికాలో పుట్టడం కాదు. ఇప్పుడు మన దే శంలో కూడా అభి వృద్ధి చెందిన దేశాలలో లభ్యమయ్యే అన్ని సదు పాయాలూ ఉన్నాయి. విద్యాబోధనలో ఎన్నో మా ర్పులు వచ్చాయి. కంప్యూటరు యుగంలో అడుగు పెట్టాం. సృజనాత్మకత ఉన్నవారికి సృష్టినంతా గుప్పిట్లో బంధిం పగలిగేంతటి అవకాశాలు ఉన్నాయి. కాబట్టి మన యువ నాయకులు జన సేన తెలుగుదేశం బిజెపి పార్టీలో ఉమ్మడి అభ్యర్థి థామస్ క్షణం ఆలస్యం చేయకుండా ముందుకు సాగారు. పట్టుదల తో శ్రమించారు. మనదేశంలో జన్మించిన థామస్ కష్టపడి ఈనాడు విదేశాల్లో కూడా స్థానం సంపాదించుకు న్నా రు.విజ్ఞా నానికి వారసులం అని విర్రవీగే విదేశీయులను సై తం ఈనాడు మన థామస్ శాసించగలిగే స్థితిలో ఉన్నా రు. విదేశాల్లో జన్మించిన మన భారతీయులు, అక్కడి వాతా వరణంలో పెరిగి, సహజసిద్ధమైన భారతీయ మేధస్సుని జత చేసి అనూహ్యమైన రీతిలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అతి చిన్న వయసులో బయో టెక్నాలజీ పూర్తిచేసి అమెరికన్లనే ఆ శ్చర్యపరిచే స్థాయికి వెళ్ళి ఈనాడు విదేశీయులను విస్మయ పరుస్తున్నారు. దీనికి కారణం... స్వయంకృషి, స్వయం మే ధా గుర్తింపు, తగిన పరిశ్రమతో పాటు అపారమైన ఆత్మ విశ్వాసం. రంగురంగుల సీతాకోకచిలుక, సృష్టిలో ఏ డిజైనరు సృష్టించలేనన్ని డిజైన్లతో, మన కళ్ళకు విందుచేస్తూ ఎగరటం మనం చూస్తున్నాం. అయితే ఇదే సీతాకోక చిలుకకు జుగుప్సాకరమైన గొంగళి పూర్వరూపం అని కూడా మనకు తెలుసు. గొంగళిగా ఉన్నప్పుడు ఆ దశను నిగ్రహ ంతో అను భవించింది. చివరకు ముళ్ళను తానే విదిలించుకొని అంద మైన రెక్కలతో ఆకాశంలోకి ఎగిరింది. అదే విధంగా థా మస్ యువతరం అనుభవించే అనేక సమస్యలను, కాంప్లెక్సులను చదివి, గొంగళిలా వాటిని విదిలించుకొని, విడిపి ంచుకొని, విజయసాధనకై విజృంభించిన అపర చాణుక్యుడు థామస్. విజయం కొరకు ఎదురు చూడనవసరం లేదు. విజయమే థామస్ కొరకు ఎంతో ఎదురుచూస్తుంది. య మయాతనకు గురిచేసి ప్రపంచంలో అడుగుపెట్టాడు. తల్లి ఆలనాపాలనలో పదేళ్ళు పెరుగుతాడు. తరువాత చుట్టూ సమాజాన్ని చూసి అనేక విషయాలు తెలుసుకుంటాడు. ఆ వి ధంగా తెలుసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది.16 ఏళ్ళు వచ్చే సరికి యవ్వనంలో అడుగుపెడతాడు. అక్కడి నుండి తానే కష్టపడి పైకి రావాలి. ఆ విధంగా కష్టపడి పైకిదిగిన యువ శాస్త్రవేత్త థామస్. నిరాశానిస్పృహలనే చీకటిలోంచి, ఆత్మ విశ్వాసం అనే వెలుగులోకి అచంచల దీక్షతో చీల్చుకువ చ్చిన దళిత బిడ్డ థామస్. ఆదరించాలని అని తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో

# పొలిటికల్ "చీప్ ట్రిక్స్" ప్రయోగించకండి



### రాష్ట్ర ప్రభుత్వానికి నవీన్ హెచ్చరిక

**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:**రాష్ట్ర లోని అవ్వ తా తల పింఛన్లతో ఆట లు వద్దని, పింఛన్ల పంపిణీలో "చీప్ ట్రిక్స్" వద్దని కాంగ్రెస్ సీనియర్ నేత, "రా యల సీమ పోరాట సమితి" కన్వీనర్ పి.నవీన్ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి సోమవారం మీడియాతో ఆయన మాటాడుతూ..ఏపీలో త్వరలో జరగబోవు ఎన్నికల నిబంధనలో భాగంగా ఎన్నికల సంఘం తా త్కాలికంగా మాత్రమే వాలంటీర్స్‌ను పింఛన్ల పం పిణీకి దూరం పెట్టి గ్రామ వార్డు సచివాలయ సిబ్బ ందితో పంపిణీ చేయమంటే రాష్ట్ర ప్రభుత్వం పిం ఛన్ల పంపిణీ విషయంలో పేద ప్రజల జీవితాలతో "దాగుడుమూతలు" ఆడటం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు "ఆడలేక మద్దెల ఓడు" అన్న చందంగా పింఛన్ల పంపిణీనీ ప్రతిపక్షాలు అడ్డుకు ంటున్నాయని దుష్ప్రచారం,రాద్ధాంతం చేయడాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నాం న్నారు. గతంలో నగంపాలక సంస్థ మున్సి పా లిటీ పంచాయతీ సి బ్బంది ద్వారా అనేక సం వత్సరాల పాటు పట్ట ణాలలో గ్రామాలలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పుడు వాలంటీర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జరిపిస్తున్నదని కేవలం ఎన్నికలు పూ ర్తయ్యే వరకు పాత పద్ధతిలో త్వరితగతిన పింఛన్లు అందిం చేలా ఏపీ చీఫ్ సెక్రటరీ దృష్టి సారించా ల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అన్ని వర్గాల పేద ప్రజలందరికీ అందిస్తున్న పిం ఛన్ల పంపిణీ పై ఎన్నికల సంఘం ఆదేశాలను "బూచిగా" చూపి ఉద్దేశపూర్వకంగా రాజకీయ వ్యూ హంలో భాగంగా సకాలంలో అర్హులకు పింఛన్లు అందకుండా ఆలస్యం చేసే "కుట్రను" రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. భారత దేశంలో ఎన్నికలు జరిగే సందర్భంలో ఏ రాష్ట్రంలో నైనా ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు జర పరాదని ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉన్నతాధికారులు భాగస్వాములు కాకూడదని ఎన్నికల నిబంధనలు చెబుతున్నాయి అందులో భాగంగా పింఛన్ల పంపిణీ వాలంటీర్స్ ద్వారా తాత్కాలికంగా వద్దని ఎన్నికల సంఘం ఆదేశిస్తే దానిని రాజకీయం చేయడం దుర్మారమన్నారు.ఏపీ లోని గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సకాలంలో ఇంటి వద్దకే వెళ్లి అవ్వ తాతలకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు అందించే బాధ్యతను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తీసుకునేలా ఏపీ చీఫ్ సెక్రటరీకి ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలపై నింద మోపేందుకు పడరాని పాట్లు పడుతున్నారని రాష్ట్రంలోని పింఛన్ దారులు అన్నీ గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం "బటన్ నొక్కి" ఇస్తున్న సంక్షేమ పథకాలు ,పింఛన్లు అన్నీ కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి కట్టే ఆస్తిపన్ను,వివిధ పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే అన్న విషయాన్ని అధికార పార్టీ నాయకులు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో "రెక్కాడితే కానీ డొక్కాడని" పేద మ ధ్యతరగతి కుటుంబాలకు వికలాంగులకు,వి తంతువులకు పింఛన్లే ఆధారమని అవ్వ తాతలు షుగర్,బీపీ దీర్ఘకాలిక జబ్బులతో వ్యాధులతో బాధపడుతూ మందుల కొనుగోళ్ల కోసం నెల మొదటి వారం కోసం ఎదురుచూస్తుంటారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనం కోసం కాకుండా మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రభుత్వ సిబ్బందిచే వెంటనే పింఛన్లు అందించాలన్నారు.

## వడగాల్పులపై అవగాహన కల్పించండి

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి**
**- ఉపాధిహామీ పని ప్రదేశాల్లో తగిన నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ**



**తిరుపతి మేజర్ న్యూస్:** సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి ఫించన్లు పంపిణీ,వడగాల్పులపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, తాగునీరు, ఉపాధి హామీ పనులు,విద్యుత్ సరఫరా పరిస్థితులు తద్దితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వీడియో సమావేశం నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు.ముందుగా రాష్ట్రంలో ఫించన్ల పంపిణీకి సంబంధించి సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి పింఛన్ల పంపిణీపై సవరించిన మార్గదర్శక ఆదేశాలను జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్లకు స్పష్టం చేశారు.ఎండ వేడిమి,వడగాల్పులు అధికం అవుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులను, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వడగాల్పులపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో ముఖ్యంగా పెద్దఎత్తున ప్రచారం చేసి అవగాహన కల్పించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, బోర్ల ఫ్లషింగ్, మరమ్మత్తులు చేపట్టాలని, ఉపాధిహామీ పనులను ఉదయం సమయంలో చేపట్టేలా ఉండాలని, పని ప్రదేశాల్లో తగిన నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, డి ఎల్ డి ఓ సుశీల దేవి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ , డి ఆర్ డి ఎ ఎ పి డి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సిపాయి ఎన్నికల ప్రచారం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 16వ వార్డులో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఇంటింటికి తిరుగుతూ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రతి ఒక్కరితో రాష్ట్రంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో మదన్న చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా జగనన్న పేదల కొరకు సచివాలయం ఏర్పాటు చేసి వారి ఇంటి వద్దకే వాలంటీర్ల ద్వారా పెన్షన్ చేరేలా చేశారని కానీ చంద్రబాబు నాయుడు పేదలకు ప్రతి నెల ఒకటో తేదీన ఇస్తున్న పెన్షన్ను రాకుండా కోర్టులో కేసు వేసి పెన్షన్ ఇంటి వద్ద కాకుండా అధికారుల వద్దకు వెళ్లి తీసుకునే విధంగా చేశాడనీ తెలిపారు. ప్రతి ఒక్కరు రాష్ట్రంలో మరోసారి సీఎంగా జగనన్నకు, నియోజకవర్గంలో మదన్నను మరో సారి ఓట్లు వేసి గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు జె పవర్, రత్నం రెడ్డి, బాలాజీ ప్రసాద్ రెడ్డి, పటాన్ ఫరీద్, కిట్టు మేస్త్రి, దాము రెడ్డి, మధు రెడ్డి , విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కండలేరు జలాశయాన్ని పరిశీలించిన కమిషనర్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**నగరానికి ప్రధాన నీటి సరఫరా చేసే కండలేరు జలాశయాన్ని సోమవారం కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. నగరానికి నీటి సరఫరా విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారు లతో చర్చించారు. జలాశయానికి నీటి సరఫరా రావడం పూర్తి అయిన తరువాత, జాగ్రత్తగా నీటిని నిల్వ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టా లన్నారు. ముఖ్యంగా మే, జూన్ నెలల్లో నీటి సర ఫరా అవసరమవుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలన్నారు. రా పూర్ మండలంలో నిర్మించిన కండలేరు జలాశ యంలోని నీటి సామార్థ్యాన్ని, సరపరా జరిగే విషయాలను పరిశీలించి అధికారులకు తగు జా గ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ మహేష్ వున్నారు.

### నిత్యావసర సరుకుల పంపిణీని పరిశీలించిన తహసిల్దార్

**చిట్టమూరు మేజర్ న్యూస్...**చిట్టమూరు మండలం మొలకల పూడి ఎండియు ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులను తహసిల్దార్ కే శ్రీనివాస్ శర్మ సోమవారం పరిశీలించారు.నిత్యావసర సరుకుల పంపిణీపై లబ్ధిదారులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు.సరుకుల పంపిణీలో ఎటు వంటి అవకతవకలు,ఇబ్బందులెదురైనా సమాచారం ఇవ్వాల న్నారు.

## పట్టణ మహిళా అధ్యక్షురాలికి సన్మానం




**నాయుడుపేట (మేజర్ న్యూస్)**

నాయుడుపేట పట్టణ మహిళ విభాగ అధ్యక్షురాలుగా నియమితు లైన వేలూరు శ్రీనివాస కన్మణిని నెల్లూరు జిల్లా ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాయుడుపేటలోని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య నివాసంలో సోమవారం పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు గా నియమించినందుకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు ధన్యవాదాలు తెలుపుటకు విచ్చేసిన శ్రీనివాస కన్మణి ని పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలుగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి,సూళ్లూరుపేట శాసనసభ్య కిలివేటి సంజీవయ్యకు, అదేవిధంగా పెద్దలు ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డికి పలువురు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జగనన్న ఆశయాలను సంజీవన్న అడుగుజాడలలో నడుస్తూ పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ కోసం శక్తివంతన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగనన్నకు సంజీవన్నకు తోడుగా మహిళలు ఉంటారని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళ పక్షపాతి అని అన్ని రంగాలలో 50% రిజర్వేషన్ కల్పించి మహిళలకు పెద్దపేట వేసిన ఏకైక నాయకుడు మా జగనన్న అని ఆమె తెలిపారు. రాష్ట్రంలో జగనన్న లాంటి ముఖ్యమంత్రి నియోజకవర్గంలో సంజీవన్నలాంటి ఎమ్మెల్యే ఉన్నంతవరకు పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో ఎప్పుడు వెలుగులు విరుజల్లుతాయని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో మచ్చలేని మా నాయకుడు మా ఎమ్మెల్యే ప్రజా అభిమాని నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి యొక్క కష్టసుఖాలను తెలుసుకొని పరిష్కరించే మార్గంలో ముందు కు అడుగులు వేస్తున్న మా నాయకుడు వెంట మేము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీ తుమ్మూరు సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన జరగబోవు జగనన్న సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని పట్టణ మహిళలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ డి సి సి బ్యాంక్ డైరెక్టర్ కల్కి మాధవరెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి. కౌన్సిలర్ దారా రవి. కౌన్సిలర్ పాలేటి నాగార్జున. సచివాలయ అర్బన్ జెఎస్సి కన్వీనర్ చదలవాడ కుమార్. కౌన్సిలర్ సరిత. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ షేక్ జరీనా. కౌన్సిలర్ షేక్ షబ్బీర్. కౌన్సిలర్ అశోక్. వైసిపి నాయకులు మోహన్. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కామిరెడ్డి రాజారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి జన్మదిన వేడుకలను పునస్కరించుకొని సోమవారం తన నివాసం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నాయుడుపేట వైసీపీ పార్టీ సంజీవయ్య యువసేన అధ్యక్షుడు పోట్లపూడి రాజేష్, కామిరెడ్డి రాజారెడ్డిని కలిసి శాలువాతో సన్మానం చేసి కేక్ తినిపించి బుద్ధుని విగ్రహమును బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పొట్లపూడి రాజేష్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో విలసిల్లుతూ రాబోవు ఎన్నికలలో కిలివేటి సంజీవయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయడం ద్వారా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి విజేతగా నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.

### అడుగడుగున అభిమానుల నీరాజనాలు

నాయుడుపేటకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు. అందరివాడైన. కామిరెడ్డి రాజారెడ్డి. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన అభిమానులు.. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పి యం ఆర్. ఎర్త్ మూవర్స్ అధినేత. పోచారెడ్డి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో పి యమ్ ఆర్. యువసేనతో కలిసి. బాణాసంచాల మధ్య. అత్యంత కోలాహలంతో శాలువాలు, పూలమాలలతో. రాజారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ అందరివాడైన మా రాజన్న .. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని.. రాజకీయంగా ఆయన మరెన్నో పదవులను అధిరోహించి.. మాలాంటి వారికి ఆదర్శప్రాయంగా నిలవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో.. విన్నమాల పెదకాపు. అరవ భూమి శ్రీనివాసులరెడ్డి, నరసింహులు నాయుడు, కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి, కరుణాకర్ రెడ్డి,పూదూరు ఉపసర్పంచి పిల్లాసి.మణి, పూడేరు సర్పంచి పులి. వెంకటేశ్వర్లు. రవి స్వామి.. తదితరులు పాల్గొన్నారు..

## వెటర్నరీ అసిస్టెంట్ ఆత్మహత్య

**ఎస్ఆర్ పురం, మేజర్న్యూస్:** సచివాల య ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చోటుచేసు కుంది. ఎస్సై రాజకుల్లయ్యప్ప కథను మేరకు ఎస్ఆర్ పురం మండలం ఏ యం పురం సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ కుమార్(27) ఆత్మహత్య చేసు కుని మృతి చెందారు. ఇతనిది తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అన్నుపల్లి ఉప్పులి వంక గ్రామం సుబ్రహ్మణ్యం కుమారుడుగా గుర్తించారు.



ఇతను ఎస్ఆర్ పురం మండలం ఏఎం.పురం సచివాలయంలో వెటర్నరీ అసి స్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎస్ ఆర్ పురం గ్రామంలో ఓ ఇంటిలో అద్దెకు తీసుకొని ఉన్నాడు ఇతను ఓ అమ్మాయిని ప్రేమిం చాడు. ఆ అమ్మాయి దక్కదేమోనని మనస్థాపానికి గురి అయి ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందా డు. కుటుంబం సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు కులయప్ప తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




## 9వ వార్డులో డాక్టర్ మేరుగ రేవంత్ చక్రవర్తి ప్రచారం

**గూడూరురూరల్ మేజర్న్యూస్:** పట్టణంలోని తొమ్మిదవ వార్డు గమ్మల్లపాలెం అంకమ్మ వీధి మహాలక్ష్మి అమ్మవారి మాయాబజార్ ప్రాంతాలలో సోమవారం సాయంత్రం వైసిపి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారు. గూడూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేరిగ మురళీధర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఆయన తరపున తనయుడు రేవంత్ చక్రవర్తి వైకాపా గెలుపుకు తన తండ్రికి మద్దతుగా ప్రచారాన్ని ప్రారంభించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్టా గోపి యాదవ్ పాటు స్థానిక నాయకులతో ప్రతి ఇంటికి వెళ్తూ ఓటర్లను వైకాపాకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. తన తండ్రి మెరిగ మురళీధర్ ను గెలిపించాలని కోరుతున్నారు. ఓటర్ల నుంచి కూడా సానుకూల స్పందన వస్తుంది. వైకాపా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో పాల్గొంటామని ఓటర్లు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో



నాయకులు, తాళ్లూరు శ్రీనివాసులు. అన్నం మురళి, మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ, కాలేశా , అల్తాఫ్, షబ్బీర్ భాష ఒకటో వార్డు కన్వీనర్ బొడ్డు జయరామయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గన వినోద్ కుమార్ శ్రీధర్ రెడ్డి, డి సురేంద్రబాబు. పోటు పాలెం దయాకర్, కొట్టు అశోక, చింతల శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు పృద్వి గురవయ్య, సతీష్ రెడ్డి , గోవర్ధన్ ,సునీల్ రెడ్డి , మురళి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## 2024 నవోదయ ఫలితాల్లో టిఎంఆర్ విజయకేతనం

### ఎంపికైన విద్యార్థి టి లాసిత మనోహర్ ను అభినందించిన మనోహర్ రెడ్డి,విజయలక్ష్మి

**చిట్టమూరు మేజర్న్యూస్:** సోమవారం విడుదలైన నవోదయ ఫలితాల్లో చిట్టమూరు మండలం కొత్తగుంటలోని తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యాసంస్థల 5వ తరగతి విద్యార్థి టి లాసిత మనోహర్ అర్హత సాధించి,సీటు సంపాదించాడు. 2024 ఫిబ్రవరిలో నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలకు హాజరై అర్హత సాధించి,సీటు సంపాదించాడు. వాకాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ టి మనోహర్,కవిత దంపతుల కుమారుడు టీ లాసిత మనోహర్ యూకేజీ నుండి 5వ తరగతి వరకు టిఎంఆర్ లో విద్యనభ్యసించాడు. టిఎంఆర్





ఆధ్వర్యంలో నిర్వహించిన నవోదయ శిక్షణా తరగతులకు హాజరై, సీటు సాధించడంపై పలువురు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. టిఎం ఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి విద్యార్థి లాసిత మనోహర్ను ప్రత్యేకంగా అభినందించి, బహుమతిని అందజేశారు. మరిన్ని పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించి,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.నవోదయ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చిన ఇంగ్లీషు ఉపాధ్యాయుడు రవి, గణితం ఉపా ధ్యాయులు గోపాల్, రీజనింగ్ ఉపాధ్యాయులు రూబేష్ లను మనోహర్ రెడ్డి అభినందించి, ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ విజయ లక్ష్మి,ప్రిన్సిపల్ రహమతుల్లా, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంస్కృతి వర్సిటీలో ఘనంగా ఉప్పల దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సోమవారం ఉత్కల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రస్మి రంజన్ మహాపత్ర ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్కల దినోత్సవం గొప్పతనాన్ని తెలియజేశారు. శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.రాధాగోవింద త్రిపాఠి మాట్లాడుతూ సంస్కృత విశ్వవిద్యాలయంలో అన్ని భాషలకు సమప్రాదాన్యం ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా ఉత్కల భాష అభివృద్ధి చెందడం కొరకు విశ్వవిద్యాలయంలో ఉత్కల పరిషత్ కూడా పూర్వమే స్థాపించడం జరిగిందన్నారు. ఉట్కల పరిశుద్ధ ద్వారా అనేక రకాల కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సబాధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉత్కల భాష అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలు విశ్వవిద్యాలయంలో చేపట్టడం జరిగిందని, ప్రత్యేకించి ఒడిస్సా రాష్ట్ర గవర్నమెంట్ సహాయంతో విశ్వవిద్యాలయంలో ఒడిస్సా చైర్మన్ నిర్వహించి 25 సంవత్సరాలు పూర్తయిందని తెలియజేశారు. దానిలో భాగంగానే ఇటీవల కాలంలో 25 సంవత్సరాల పూర్తి చేసిన శుభసందర్భంగా ఒక కీర్తిస్థూపాన్ని జగన్నాథ మందిరం ముందు ఆవిష్కరించామన్నారు. ప్రత్యేకించి జగన్నాథ సాహిత్యం పైన అనేక పరిశోధనలు ఒడిస్సా చైర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని వివరించారు. ఇటీవల కాలంలో 20 మంది ఒడిస్సా రాష్ట్రానికి సంబంధించిన విద్యార్థులు విశ్వవిద్యాలయంలో చదివి వారి రాష్ట్రంలో సంస్కృత అధ్యాపకులుగా కూడా ఉద్యోగాలు పొందరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్ ప్రొ.టి.వి. రాఘవచార్యులు, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్జే రమాశ్రీ, ఉత్కల పరిషత్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ ఆచారి, ఒడిస్సా చైర్ డైరెక్టర్ డా.జ్ఞానరంజన పండా, అడ్వైజర్ ప్రొ.జి.శంకర నారాయణ, కోఆర్డినేటర్ డా. తపన్ కుమార్ గడై, అడిషనల్ కోఆర్డినేటర్ డా.దిలీప్ కుమార్ మిశ్రా విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, ఒరిస్సా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిగుబ్బ, కదిరిలో సీఎం జగన్ పర్యటన దృశ్యాలు


















